




RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం








కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 246 గురువారం, సెప్టెంబర్ 24 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com


# రైతు రిజిస్ట్రీకి ఇన్ని ప్రదక్షిణలా..?

- ●మీ-సేవా.. సీఎస్సీ.. ఏఈవో కార్యాలయాల చుట్టూ రైతుల పరుగులు
- ●వ్యక్తిగత నమోదు ద్వారానే యూరియా యాప్ "హిట్"..
- ●ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో లాగా వ్యక్తిగత నమోదుకు అవకాశం కల్పించాలని వినతులు
- ●గ్రామాల్లో లేని రైతుల కోసం క్యాంపులా...?
- ●ఆగస్టు 13 వరకు పట్టాదారు పాస్‌బుక్ ఉన్న రైతులకు అవకాశం
- ●పంట కొనుగోళ్లు, ఎరువులు, పంట రుణాలు, పీఎం కిసాన్ తదితరాలకు తప్పనిసరి
- ●రాష్ట్ర స్థాయి అధికారుల అవగాహన లోపం.. రైతులకు శాపంగా మారుతున్న రిజిస్ట్రీ ప్రక్రియ..
- ●ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో దూసుకెళ్లిన తెలంగాణ రైతులు.. రిజిస్ట్రీలో మాత్రం తిప్పలెందుకు?




**(జోర్దార్ హైదరాబాద్-అగ్రికల్చర్ బ్యూరో చీఫ్)**

రైతు సంక్షేమం కోసం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు రిజిస్ట్రీ) ప్రక్రియ రైతులకు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతోంది. తమ వివరాలు నమోదు చేయించుకునేందుకు రైతులు మీ-సేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్సీలు), ఏఈవో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు నమోదు తప్పనిసరి అని అధికారులు చెబుతుండగా.. మరోవైపు ప్రక్రియపై పూర్తిస్థాయి అవగాహన లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**వ్యక్తిగత నమోదుకు అవకాశం ఏదీ?**

ఫార్మర్ రిజిస్ట్రీలో రైతు పేరు, భూమి వివరాలు, పంట సాగు తదితర సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం రైతులు సంబంధిత కేంద్రాలు, అధికారుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. అయితే తమకు తామే మొబైల్ ద్వారా నమోదు చేసుకునేలా వ్యక్తిగతంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో ముందుండే తెలంగాణ రైతులకు ఈ అవకాశం కల్పిస్తే అనవసరపు తిరుగుళ్లు తగ్గుతాయని చెబుతున్నారు.

**గ్రామాల్లో లేని రైతుల పరిస్థితి ఏమిటి?**

ఉపాధి, వ్యాపారం, ఇతర కారణాలతో పలువురు రైతులు ప్రస్తుతం గ్రామాల్లో ఉండటం లేదు. మరికొందరు ఇతర ప్రాంతాల్లో నివసిస్తూ వ్యవసాయ భూములను సాగు చేయిస్తున్నారు. ఇలాంటి రైతులు రిజిస్ట్రీ కోసం స్వగ్రామాలకు రావాల్సిన ఎపర్పడితే ఇబ్బందులు తప్పవని అంటున్నారు.

**ఆగస్టు 13 వరకు పట్టా పాస్‌బుక్ ఉన్నవారికి..**

ఆగస్టు 13 వరకు పట్టాదారు పాస్‌బుక్ కలిగిన రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. దీంతో అర్హత ఉన్న ప్రతి రైతు తమ వివరాలు సక్రమంగా నమోదయ్యాయా లేదా అనే విషయాన్ని పరిశీలించుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

**పథకాలన్నింటికీ కీలకంగా..**

ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదైన వివరాలు భవిష్యత్తులో రైతులకు అందే పలు సేవలు, పథకాలతో అనుసంధానం కానున్నాయి. పంట కొనుగోళ్లు, ఎరువుల సరఫరా, పంట రుణాలు, పీఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో రైతు వివరాలు కీలకం కానున్నాయి. దీంతో రిజిస్ట్రీలో పేరు లేకపోతే భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతాయా అన్న ఆందోళన రైతుల్లో నెలకొంది.

**ఎఫ్ఎఫ్ఎస్‌లో ముందుండి.. రిజిస్ట్రీలో ఎందుకు వెనుకడుగు?**

వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగానికి తెలంగాణ రైతులు అలవాటు పడ్డారని, ఎఫ్ఎఫ్ఎస్ యాప్ వినియోగంలో దేశానికే దిక్సూచిగా నిలిచిన రైతులు.. తమ రైతు గుర్తింపు కార్డు కోసం మాత్రం ఇన్ని కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాల్సి వస్తోందని ప్రశ్నిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన ఉన్నప్పుడు రిజిస్ట్రీ ప్రక్రియను కూడా మరింత సులభతరం చేయాలని కోరుతున్నారు.

**తిరుగుళ్లు తగ్గించాలి**

రైతు రిజిస్ట్రీ లక్ష్యం మంచిదే అయినప్పటికీ.. అమలు విధానం రైతులకు భారంగా మారకూడదని రైతు సంఘాలు, పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత నమోదుకు అవకాశం, గ్రామస్థాయిలో ప్రత్యేక క్యాంపులు, స్పష్టమైన మార్గదర్శకాలు, హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేస్తే రైతుల ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని చెబుతున్నారు.

**వ్యక్తిగత నమోదు ద్వారానే యూరియా యాప్ "హిట్"..**

రైతు స్వంతంగా బుక్ చేసుకోవడం ద్వారానే యూరియా యాప్ విజయవంతమైనదన్న విషయం ఉన్నతాధికారులకు తెలిసి కూడా రైతులను, క్షేత్ర స్థాయి సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారు. రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చే ప్రతి కొత్త వ్యవస్థ.. రైతును కార్యాలయాల చుట్టూ తిప్పేదిగా కాకుండా, రైతు ఇంటి నుండి చేసుకునేలా సేవలు చేరేలా ఉండాలన్నదే రైతుల ప్రధాన డిమాండ్. ఈ విషయం అధికారులను జోర్దార్ ప్రతినిధి సంప్రదించగా, ఈ విధంగా తెలిపారు:

### ఉద్యోగ సంఘాలతో చర్చలు సఫలం..

# రెండు డీఏలకు సర్కార్ ఓకే




**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణ ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాలు జరిపిన చర్చలు ముగిశాయి. రెండు డీఏలు ఇచ్చేందుకు సర్కార్ అంగీకరించింది. అలాగే నాలుగు నెలల తర్వాత మరో డీఏ ఇచ్చేందుకు ఓకే చెప్పింది. అంతేకాకుండా, ఈ నెలలోనే పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చింది. పీఆర్సీ కమిషన్ గడువును పొడిగించకుండా నివేదిక అందేలా చూడాలని ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. గడువులోపే పీఆర్సీ ప్రకటించాలని కోరాయి. డీఏ, పీఆర్సీ విషయంలో ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం సచివాలయం మీడియా పాయింట్ వద్ద తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ... సీఎస్ ఆధ్వర్యంలో జాయింట్ స్టాఫ్ కమిటీ మీటింగ్ జరిగిందని తెలిపారు. ఉద్యోగుల నుంచి వస్తున్న ప్రధాన డిమాండ్లతో ఈనెల 6న ఉద్యోగ సంకల్ప సభ నిర్వహించామని తెలిపారు. మొత్తం 68 డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం సానుకులంగా మార్గం చూపించినట్లు తెలిపారు. మొదటి డీఏ 3.64, రెండో డీఏ 2.74 కు ప్రభుత్వం అంగీకారం తెలిపింద``న్నారు. నివేదిక రాగానే పీఆర్సీపై నిర్ణయం తీసుకుటామని చెప్పారని లచ్చిరెడ్డి పేర్కొన్నారు.

### నెల రోజుల్లోగా ప్రభుత్వ ఆసుపత్రులకు పెండింగ్

# బిల్లులు చెల్లించాలని హెచ్చరిక




**హైదరాబాద్ :** ఐదుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోతే రేవంత్ కు పరామర్శించే సమయం కూడా లేకపోయిందని మండిపాటుఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో చోటుచేసు కున్న ఏసీ పేలుడు ఘోర ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణ మని, ఈ ఘటనలో ఐదుగురు పసికం దులు మరణించడం అత్యంత ఆవేదన కలిగిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడి ఆదిలాబా ద్‌లోని సురక్ష చిల్డ్రన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, వారి తల్లిదండ్రులను నేడు ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదుగురు గిరిజన, మైనార్టీ పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతే కనీసం వచ్చి పరామర్శించే సమయం కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. వైఫల్యాలను ఎండగడుతూ, సీఎంకు నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవధిలోగా ప్రభుత్వ ఆసుపత్రుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, గిరిజన గూడేలకు రహదారి సదుపాయాలు కల్పించాలని, కేంద్ర నిధుల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు నిధులు కేటాయించకపోతే ఆదివాసీలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 'ఘెరావ్' చేపడతామని హెచ్చరించారు. రిమ్స్‌లో 150 ఏసీలు ఉన్నా ఒక్క మెకానిక్ కూడా లేకపోవడం, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో రూ.500 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని దుయ్యబట్టారు.

# పెట్రోల్ బంకుల్లో 'దోపిడీ'.. పర్యవేక్షణ ఏది?

- ●తూనికలు--కొలతల్లో మోసాల ఆరోపణలు.. కనీస సౌకర్యాలకూ దిక్కులేదు
- ●పర్మిషన్లపై అనుమానాలు.. ఇల్లంతకుంటలో పంచాయతీ తీర్మానం లేకుండానే అనుమతా?
- ●జమ్మికుంటలో 20 ఏళ్ల క్రితం కల్తీ ఆరోపణలపై బంకు సీజ్.. నేటికీ తనిఖీలపై ప్రశ్నలు

**కరీంనగర్ జోర్దార్ నిఘా బృందం**

కరీంనగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల సంఖ్య పెరుగుతున్నా.. వినియోగదారులకు అందాల్సిన కనీస సౌకర్యాలు, ఇంధన నాణ్యత, తూనికలు--కొలతల పర్యవేక్షణపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొన్ని బంకుల్లో తూనికలు, కొలతల్లో అక్రమాలు జరుగుతున్నాయని, ఇంధన నాణ్యతపై అనుమానాలు ఉన్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము ఆర్థికంగా నష్టపోతున్నామని వాహనదారులు వాపోతున్నారు. పెట్రోల్ బంకులపై సివిల్ సప్లైస్, తూనికలు--కొలతల శాఖ అధికారులు క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ.. తనిఖీలు నామమాత్రంగానే సాగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న బంకులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత శాఖలు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

**టాయిలెట్లు.. గాలి సదుపాయాలేవీ?**

పెట్రోల్ బంకుల్లో పురుషులు, మహిళలకు ప్రత్యేక టాయిలెట్లు, పరిశుభ్రమైన వాతావరణం, వాహనాలకు ఉచిత గాలి వంటి కనీస సదుపాయాలు అందుబాటులో ఉండాల్సి ఉన్నా.. కొన్ని బంకుల్లో అవి సక్రమంగా లేవని వినియోగదారులు చెబుతున్నారు. టాయిలెట్ల పరిశుభ్రత, నిర్వహణ




విషయంలోనూ నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపిస్తున్నారు. బంకుల నిర్వహణను పర్యవేక్షించాల్సిన సంబంధిత పెట్రోలియం సంస్థల ఏరియా మేనేజర్లు కూడా నిబంధనల అమలుపై తగిన చర్యలు తీసుకోవడం లేదని వినియోగదారులు విమర్శిస్తున్నారు. సదుపాయాలు కల్పించని బంకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**తీర్మానం లేకుండానే బంకుకు అనుమతా?**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఓ పెట్రోల్ బంకుకు సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం, మినిట్ బుక్‌లో నమోదు తదితర అంశాలపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. పంచాయతీ తీర్మానంలో నమోదు లేకుండానే బంకుకు అనుమతి ఎలా లభించిందని వారు ప్రశ్నిస్తున్నారు. సదరు బంకుకు సంబంధించిన పంచాయతీ తీర్మానం, మినిట్ బుక్ నమోదు, అనుమతులు, ఇతర రికార్డులను అధికారులు బహిర్గతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిబంధనల ప్రకారం అనుమతుల ప్రక్రియ పూర్తయిందా లేదా అన్నదానిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

**వీణవంకలోనూ వివరాలపై స్పష్టత కరువు?**

వీణవంక మండలంలో ఉన్న పెట్రోల్ బంకుల సంఖ్య, వాటి అనుమతులు, పంచాయతీ రికార్డులు, ప్రభుత్వ నిబంధనల అమలుపై పూర్తి వివరాలు అందుబాటులో లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమ పరిధిలోని బంకులకు సంబంధించిన అనుమతులు, రికార్డులపై సంబంధిత అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

**20 ఏళ్ల క్రితం జమ్మికుంటలో కలకలం**

జమ్మికుంట పట్టణంలోని హుజూరాబాద్ రోడ్డులో సుమారు 20 ఏళ్ల క్రితం ఓ పెట్రోల్ బంకులో కల్తీ జరుగుతోందన్న ఆరోపణలు వెలువడటంతో పోలీసులు చర్యలు తీసుకుని బంకును సీజ్ చేసిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించిందని స్థానికులు గుర్తుచేస్తున్నారు. గతంలో ఇలాంటి ఆరోపణలపై చర్యలు తీసుకున్న ఘటనలు ఉన్నప్పటికీ.. ప్రస్తుతం పెట్రోల్ బంకులపై సంబంధిత శాఖల పర్యవేక్షణ ఏ మేరకు ఉందన్న ప్రశ్నలు వినియోగదారుల నుంచి వినిపిస్తున్నాయి.

**ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని డిమాండ్**

జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులపై సంబంధిత శాఖలు సమగ్ర తనిఖీలు నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు. తూనికలు--కొలతలు, ఇంధన నాణ్యత, టాయిలెట్లు, ఉచిత గాలి సదుపాయం, అనుమతులు, పంచాయతీ రికార్డులు తదితర అంశాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. అనుమతుల నుంచి బంకుల నిర్వహణ వరకు నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నదానిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ఆరోపణలు వాస్తవమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పెట్రోల్ బంకుల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

### రైతుల పోరాటంతోనే

# ప్రభుత్వం దిగొచ్చింది



**జూరాల:** జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం, తెలంగాణ ప్రజల కనీస అవసరాలను తీర్చేలా ఈ ప్రభుత్వాన్ని పరుగులు పెట్టించడమే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎట్టకేలకు దిగొచ్చి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# పెద్దపల్లి డిపిఓ కార్యాలయ లాప్టాప్ అడ్రస్ ఎక్కడ?

**పెద్దపల్లి జోర్దార్ (ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన ల్యాప్‌టాప్ ప్రస్తుతం కార్యాలయంలో కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. కార్యాలయ విధులు, అధికారిక నివేదికలు, వీడియో కాన్ఫరెన్స్‌లు, గ్రామపంచాయతీల ఆన్‌లైన్ కార్యకలాపాల పర్యవేక్షణకు ఉపయోగించాల్సిన ల్యాప్‌టాప్ రిటైర్డ్ డీపీఓ వద్ద ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే దానిని కార్యాలయానికి తిరిగి అప్పగించాల్సిందిగా కోరినా, తనకు గిఫ్ట్‌గా వచ్చిందని చెప్పినట్లు అధికారులు వెల్లడించడం మరింత చర్చకు దారితీసింది. పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేసిన వీరబుచ్చయ్య ఈ ఏడాది మార్చి 31న పదవీ విరమణ పొందారు. ఆయన పదవీ విరమణ అనంతరం ప్రభుత్వానికి చెందిన ల్యాప్‌టాప్‌ను కూడా తన వెంట తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ విషయాన్ని గుర్తించిన డీపీఓ కార్యాలయ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నోట్ ఫైల్ పంపినట్లు తెలుస్తోంది. కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యాలయ సిబ్బంది రిటైర్డ్ డీపీఓను కలిసి ల్యాప్‌టాప్‌ను తిరిగి అప్పగించాలని కోరినట్లు సమాచారం. అయితే తాను దానిని గిఫ్ట్‌గా వచ్చిందని చెప్పినట్లు అధికారులు వెల్లడించడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఈ వ్యవహారం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లినా ల్యాప్‌టాప్ ఇంకా కార్యాలయానికి చేరకపోవడం చర్చనీయాంశంగా మారింది. 2021లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి డీపీఓలకు పలు డివైజ్‌లను ప్రభుత్వం కేటాయించి, అధికారిక విధుల నిర్వహణ




కోసం కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం విధుల నిర్వహణ కోసం కేటాయించిన ప్రభుత్వ ల్యాప్‌టాప్‌ను పదవీ విరమణ అనంతరం వ్యక్తిగతంగా తీసుకెళ్లే అవకాశం ఉందా అనే అంశంపై ఇప్పుడు చర్చ జరుగుతోంది.

**అధికారిక విధులకు ల్యాప్‌టాప్ కీలకం**
డీపీఓ కార్యాలయంలో ల్యాప్‌టాప్ ద్వారా అనేక కీలకమైన అధికారిక కార్యకలాపాలను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ముఖ్యంగా వీడియో కాన్ఫరెన్స్‌లు, జూమ్ సమావేశాల్లో పాల్గొనడం, ఈ-పంచాయతీకి సంబంధించిన రోజువారీ నివేదికలను పర్యవేక్షించడం, ఈ-గ్రామస్వరాజ్ ద్వారా గ్రామపంచాయతీల ఆర్థిక లావాదేవీలు, ఎఫ్ఎఫ్‌సీ ఆదాయవ్యయ వివరాలు, చెల్లింపులను పరిశీలించడం వంటి పనులు నిర్వహించాల్సి ఉంటుంది. అదేవిధంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల ఆమోదాలు, డీఎస్ఆర్ హాజరు పర్యవేక్షణ, మండల పంచాయతీ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారుల తనిఖీలు, కేటాయింపులు, ప్రజా డ్యాష్‌బోర్డులో పన్నుల వసూళ్ల వివరాల పరిశీలన వంటి అనేక అధికారిక కార్యకలాపాలకు ల్యాప్‌టాప్ అవసరం ఉంటుంది.

**అధికారుల వివరణపై ప్రశ్నలు**
ల్యాప్‌టాప్‌ను తిరిగి కార్యాలయానికి అప్పగించాల్సిందిగా కోరినప్పటికీ అది తనకు గిఫ్ట్‌గా వచ్చిందని రిటైర్డ్ అధికారి చెప్పినట్లు అధికారులు వెల్లడించడం చర్చకు దారితీసింది. ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన పరికరం పదవీ విరమణ అనంతరం వ్యక్తిగతంగా తీసుకెళ్లే అవకాశం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న ల్యాప్‌టాప్ ఇప్పటికీ రిటైర్డ్ అధికారి వద్దే ఎందుకు ఉంది? కార్యాలయానికి తిరిగి అప్పగించేందుకు ఎందుకు ఆలస్యం జరుగుతోంది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి..

**- మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు**



**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 24 :**
మహబూబ్‌నగర్ పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు, నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాటు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జనోత్సవం జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రజలు విధిగా పాటించాల్సిన కొన్ని కీలకమైన అంశాలను ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..?ఉత్సవాల్లో డీజేల వినియోగానికి ఎలాంటి అనుమతి లేదని డీఎస్పీ తెలిపారు. అధిక శబ్దం కారణంగా వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులపాలయ్యే అవకాశం ఉన్నందున నిబంధనలను అందరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అదేవిధంగా, నిమజ్జన ప్రాంతాల వద్ద నీటిలో ఎవరూ అతిగా లోతుకు వెళ్లవద్దని హెచ్చరించారు. అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పాటిస్తూ, ప్రమాదకర ప్రదేశాలకు దూరంగా ఉండి అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు.
?విగ్రహాల తరలింపు మరియు ఊరేగింపు సమయంలో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చిన్నచోట కూడా విద్యుత్ ప్రమాదాలకు తావివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక నిమజ్జన వేడుకల్లో భాగంగా ఎవరూ మద్యం సేవించి పాల్గొనరాదని, ముఖ్యంగా యువకులు మరియు వాహనాలు నడిపేవారు ఈ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల ప్రాణరక్షణకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారని, పండుగను అందరూ సంతోషంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముగించుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# హత్య కేసు నిందితుడికి జీవిత ఖైదు,

**లక్ష రూపాయల జరిమానా - వికారాబాద్ జిల్లా ఎస్పీ**



**పరిగి, సెప్టెంబర్ 24 :** పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సంచలనాత్మక హత్య కేసుకు సంబంధించి గౌరవ న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నేరానికి పాల్పడిన నిందితుడికి జీవిత ఖైదుతో పాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఆమె వెల్లడించారు. ?ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ... మహిళలపై అఘాయిత్యాలకు, హత్యలకు పాల్పడే వారిని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదని, అటువంటి వారికి చట్టపరంగా అత్యంత కఠినమైన శిక్షలు పడేలా జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. ?ఈ కేసులో పోలీసులు అత్యంత ప్రతిభావంతులుగా వ్యవహరించారని ఎస్పీ కొనియాడారు. సంఘటన జరిగిన వెంటనే కేసు నమోదు చేసి, ఎనుబడిన ఆధారాలను పక్కాగా సేకరించామని పేర్కొన్నారు. వైద్యపరమైన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు మరియు భౌతిక సాక్ష్యాలను కోర్టులో పటిష్టంగా ప్రవేశపెట్టడం వల్లే నిందితుడికి త్వరగా శిక్ష పడేలా చేయగలిగామని తెలిపారు.?దర్యాప్తు దశ నుండి తుది తీర్పు వెలువడే వరకు నిబద్ధతతో పనిచేసిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులందరినీ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో, మహిళలకు రక్షణ కల్పించడంలో పోలీసు శాఖ ఎప్పుడూ ముందుంటుందని, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా పకడ్బందీ చర్యలు కొనసాగుతాయని ఎస్పీ హెచ్చరించారు.

# 15 ఏండ్లుగా 'సమగ్ర' అన్యాయం.

- ●26,041 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు కరువైన భవిష్యనిధి భద్రత!
- ●చట్టాలున్నా అమలుకాని ఈపీఎఫ్ ప్రయోజనాలు
- ● దశాబ్దన్నర కాలంగా సామాజిక భద్రతకు నోచుకోని వైనం
- ● వయసు పైబడి రిటైర్ అవుతున్నా ఖాళీ చేతులే దిక్కు
- ● ప్రభుత్వాలు మారుతున్నా మారని ఉద్యోగుల తలరాతలు




**(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)**
దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి అహర్నిశలూ శ్రమిస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జీవితాలు చీకట్లోనే మగ్గుతున్నాయి. గత 15 సంవత్సరాలుగా విధుల్లో కొనసాగుతున్న 26,041 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు చట్టబద్ధంగా దక్కాల్సిన ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం నేటికీ అమలు కాకపోవడం వారి పట్ల జరుగుతున్న ఘోర అన్యాయానికి అద్దం పడుతోంది. సమాన పనికి సమాన వేతనం దేవుడెరుగు, కనీసం పదవీ విరమణ తర్వాత జీవితానికి భరోసానిచ్చే పీఎఫ్ కూడా లేకపోవడంతో వేలాది మంది ఉద్యోగుల కుటుంబాలు సామాజిక, ఆర్థిక భద్రత లేక తీవ్ర ఆందోళన చెందుతున్నాయి.

**చట్టం ఏం చెబుతోంది ? పాలకులు ఏం చేస్తున్నారు?**
కేంద్ర ప్రభుత్వ 'ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ చట్టం, 1952' ప్రకారం 20 మంది కంటే ఎక్కువ సిబ్బంది ఉన్న ఏ ప్రభుత్వ, ప్రైవేట్ లేదా కాంట్రాక్ట్ సంస్థలోనైనా ఉద్యోగులకు పీఎఫ్ సదుపాయం కల్పించడం తప్పనిసరి. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పీఎఫ్ హక్కులను నిరాకరించకూడదని స్పష్టమైన తీర్పులు ఇచ్చింది. కానీ, ప్రభుత్వ విద్యాశాఖ పరిధిలోనే నడుస్తున్న సమగ్ర శిక్షా విభాగంలో మాత్రం ఈ చట్టాలు తుంగలో తొక్కబడుతున్నాయి. కేజీబీవీ ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు,పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు మరియు కార్యాలయ సిబ్బందితో కలిపి మొత్తం 26,041 మంది ఉద్యోగులు దశాబ్దన్నర కాలంగా సామాజిక భద్రతకు నోచుకోకుండా వెట్టిచాకిరీ చేస్తున్నారు.

**15 ఏండ్ల శ్రమకు దక్కని గుర్తింపు**
ఈ విభాగంలో చేరినప్పుడు ముప్పై ఏళ్ల వయసున్న యువకులు ఇప్పుడు యాభై ఏళ్లకు చేరుకున్నారు. కొందరు ఉద్యోగులు వయసు పైబడి, అనారోగ్య కారణాల వల్ల ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా ఖాళీ చేతులతో ఇళ్లకు వెళ్తున్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయే తప్ప, పీఎఫ్ ద్వారా అందే పెన్షన్ గానీ, ఇన్సూరెన్స్ వంటి కనీస సాయం కూడా అందడం లేదు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వాలు చేస్తున్న మానవ హక్కుల ఉల్లంఘనే అని ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి.

**హామీలు నీటి మూటలేనా?**
ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను తీరుస్తామని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తామని, వేతనాలు పెంచుతామని హామీల వర్షం కురిపిస్తున్నాయి. కానీ, అధికార పీఠం ఎక్కాక బడ్జెట్ సాకులు చెపుతూ కాలయాపన చేయడం పరిపాటిగా మారింది. నెలల తరబడి వేతనాలు ఆలస్యం కావడం ఒకవైపు, భవిష్యత్తుకు భరోసా లేకపోవడం మరోవైపు ఉద్యోగులను అప్పుల ఊబిలోకి నెడుతోంది. ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్లు:

- వెనువెంటనే ఈపీఎఫ్ అమలు: 26,041 మంది ఉద్యోగులందరికీ తక్షణమే ఈపీఎఫ్ ఖాతాలను ప్రారంభించి పీఎఫ్ సౌకర్యం కల్పించాలి.
- రెట్రోస్పెక్టివ్ (గత కాలం) నుండి చెల్లింపు: ఉద్యోగులు విధుల్లో చేరిన నాటి నుండి (గత 15 ఏండ్ల కాలానికి) ప్రభుత్వ యాజమాన్య వాటాను లెక్కగట్టి ఉద్యోగుల పీఎఫ్ ఖాతాల్లో జమ చేయాలి, అప్పుడే సీనియర్ ఉద్యోగులకు న్యాయం జరుగుతుంది.
- సామాజిక భద్రత: పీఎఫ్‌తో పాటు ఉచిత వైద్యం కోసం హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.

విద్యా రంగాన్ని నడిపిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల పట్ల ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి సరికాదు. చట్టబద్ధమైన హక్కు అయిన భవిష్యనిధిని 15 ఏళ్లుగా నిరాకరించడం శ్రమ దోపిడీ కిందకే వస్తుంది. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి 26,041 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు 'ఈపీఎఫ్' వర్తింపజేసి, వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# కీచక ఉపాధ్యాయుడు అరెస్ట్..

**పరిగి, సెప్టెంబర్ 24 :**



విద్యార్థులను వేధిస్తున్న కీచక ఉపాధ్యాయుడు అరెస్ట్.. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో తీవ్ర కలకలం రేపిన ఒక అమానుష ఘటనలో, విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరిగి పట్టణంలోని ఒక ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆ వ్యక్తి, విద్యార్థులకు చక్కటి విద్యాబుద్ధులు నేర్పించి మంచి బాటలో నడిపించాల్సిన గురుతర బాధ్యతను పూర్తిగా విస్మరించాడు. బడికి వచ్చే పసిపిల్లలను రక్షించాల్సింది పోయి, వారితోనే అసభ్యకరంగా ప్రవర్తిస్తూ పైశాచికానందానికి పాల్పడ్డాడు. ఉపాధ్యాయుడి ప్రవర్తనతో తీవ్ర మనోవేదనకు గురై, భయపడిపోయిన విద్యార్థులు ఎంతో ధైర్యం చేసి హాస్టల్ వార్డెన్‌కు వెళ్లి తమ గోడు వెళ్లబోసుకున్నారు. పిల్లల ద్వారా అసలు విషయం తెలుసుకున్న వార్డెన్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అప్రమత్తమై స్థానిక పోలీసులకు సమగ్ర సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బాధితుల నుంచి వివరాలు సేకరించి, నిందితుడైన ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకున్నారు. అతనిపై పలు చట్టాల కింద కఠిన కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు అధికారికంగా తెలిపారు. సమాజంలో "గురుదేవో భవ" అంటూ దేవుడితో సమానంగా పూజించబడే ఉపాధ్యాయ వృత్తికి ఈ ఘటన మచ్చ తెచ్చిందని స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలను విజ్ఞానాలయాలుగా తీర్చిదిద్దాల్సిన చోట, కొందరు మృగాలలా ప్రవర్తించడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. పసిపిల్లల భద్రతను గాలికొదిలేసే ఇలాంటి కామాంధులకు సమాజంలో నూకలు లేకుండా చేయాలని, వీరికి అత్యంత కఠినమైన శిక్ష పడితేనే భవిష్యత్తులో ఇలాంటి అరాచకాలు పునరావృతం కావని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# కాగితాలకే విద్యాశాఖ ఉత్తర్వులు!

**- క్లాస్‌రూమ్‌లు వదిలి ఆఫీసుల్లోనే ఉపాధ్యాయుల తిష్ట**
**- అక్రమ డిప్యుటేషన్లపై చర్యలు శూన్యం..**
**ఉపాధ్యాయుల కొరతతో ప్రభుత్వ పాఠశాలలు**
**- ఆఫీసు విధుల నుంచి వెంటనే వెనక్కి పంపాలని**
**తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్**

**(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయుల అక్రమ డిప్యుటేషన్లను రద్దు చేస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ గతంలో జారీ చేసిన =వ.చీశీ.1108/ూవతీ.×××/2024 ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. పలువురు ఉపాధ్యాయులు సుదీర్ఘకాలంగా పాఠశాలలకు దూరంగా వివిధ విద్యాశాఖ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు బోధన విధులకు కేటాయించిన కొందరు ఉపాధ్యాయులు డీఈఓ కార్యాలయాలు, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు (డీసీఈబీ), మండల వనరుల కేంద్రాలు (ఎంఆర్‌సీ) తదితర కార్యాలయాల్లో వివిధ హోదాల్లో కొనసాగుతున్నారని




ఆరోపణలు వస్తున్నాయి.

**ఆదాయం వచ్చే పోస్టుల కోసం పైరవీల ఆరోపణలు**
కంప్యూటర్ ఆపరేటర్లు, కోఆర్డినేటర్లు, ఏఎస్ఓలు తదితర కార్యాలయ విధుల్లో కొందరు ఉపాధ్యాయులు కొనసాగుతున్నారని, ఇందుకోసం పైస్థాయి అధికారుల వద్ద పైరవీలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. విద్యాశాఖ ఇప్పటికే కొందరి వివరాలను సేకరించినప్పటికీ.. వారిపై తదుపరి చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఆర్‌టీఈ నిబంధనల అమలుపై ప్రశ్నలు**
ఉపాధ్యాయులను బోధనేతర విధుల్లో వినియోగించడం వల్ల విద్యార్థి--ఉపాధ్యాయ నిష్పత్తిపై ప్రభావం పడుతోందని, ఇది విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ) నిబంధనల అమలుపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోందని విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారుఆర్‌టీఈ చట్టంలోని సెక్షన్ 25 ప్రకారం పాఠశాలల్లో నిర్దేశిత విద్యార్థి--ఉపాధ్యాయ నిష్పత్తి కొనసాగాల్సి ఉంటుంది. అలాగే సెక్షన్ 27 ప్రకారం ఉపాధ్యాయులను సాధారణ విద్యేతర పనులకు వినియోగించడంపై పరిమితులు ఉన్నాయి. జనాభా గణన, విపత్తు సహాయక చర్యలు, ఎన్నికల విధులు వంటి చట్టంలో పేర్కొన్న మినహాయింపులు మినహా ఉపాధ్యాయుల వినియోగంపై నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. తరగతి గదులకు పంపాలని డిమాండ్
ఆఫీసుల్లో కొనసాగుతున్న డిప్యుటేషన్లను సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవాటిని వెంటనే రద్దు చేసి ఉపాధ్యాయులను వారి మాతృ పాఠశాలలకు పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ డిమాండ్ చేస్తున్నాయి.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా మహేందర్

**(ఆసిఫాబాద్ జోర్దర్ ప్రతినిధి)**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా బెజ్జూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ముప్పిడి మహేందర్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యారంగానికి అందిస్తున్న విశేష సేవలను గుర్తించిన స్థానిక ప్రముఖులు, అధికారులు ఆయనను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎంతో అనితరసాధ్యమని



ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు.

# విలేకరిపై దాడిని ఖండించిన
## టి డబ్ల్యూ జె యప్ జిల్లా అధ్యక్షుడు

**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:**విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న విలేకరి నర్సింహులుపై ఇద్దరు యువకులు దాడి చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బి. గిరిబాబు తీవ్రంగా ఖండించారు. మంగళవారం రాత్రి ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద నర్సింహులుపై దాడి జరగగా, గాయపడిన ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గిరిబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం 10.30 గంటలకు మీడియా ప్రతినిధులు ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకోవాలని, అనంతరం జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.



# సర్పంచులకు వినాయక మండలి సన్మానం



- విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి
- ప్రశాంత వాతావరణంలో గణపతి నిమజ్జనాలు నిర్వహించాలి.

**రామగిరి జోర్దార్ ప్రతినిధి:** మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధి లద్నాపూర్ ఆర్ అండ్ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండలి ఆధ్వర్యంలో లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు, పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకుడు గొర్రె నరేష్ యాదవ్‌లకు చిరు సన్మానం నిర్వహించారు. అనంతరం గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని తెలిపారు.గణపతి నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో వ్యవహరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రొడ్డ శ్రీనివాస్, తుమ్మల అశోక్, చిప్ప రాజేశం, రాజబాబు, శ్రీను, రామచందర్, కుమార్, సురేష్, కోటేష్, శ్రీధర్, రవితేజ, చందు, నరేష్, సుక్కు, నరేందర్, వెంకటేష్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 108 రకాల ప్రసాదాలతో
# గణపయ్యకు మహా నైవేద్యం!

- కోలాటాలు, నృత్యాలు, చిన్నారుల సందడితో లద్నాపూర్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**మంథని జోర్దార్ ప్రతినిధి:**మండలంలోని లద్నాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి.ఆర్అండ్ఆర్ వినాయక మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని 108 రకాల పిండి వంటకాలు, తీపి పదార్థాలతో గణనాథుడికి మహా నైవేద్యం సమర్పించారు.కుంకుమ పూజలు, దీపారాధన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. అనంతరం భక్తులు, గ్రామస్తులు, చిన్నారులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. మహిళల కోలాటాలు, నృత్య ప్రదర్శనలు, చిన్నారుల పాటల పోటీలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కాలనీ ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది.ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేసిన మండలి సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామస్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

భజన కార్యక్రమాల్లో పాల్గొన్న భజన బృంద సభ్యులకు గణనాథుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు.







మహిళలు కోలాటాలతో, చిన్నారులు కేరింతలతో పాల్గొనడంతో నిమజ్జన వేడుకలు అహ్లాదకరంగా సాగాయి.

# చలో యాదగిరిగుట్టకు ఉద్యమకారుల పిలుపు

- 27న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోస్టర్ ఆవిష్కరణ

**రామగిరి, జోర్దార్ ప్రతినిధి:**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27న నిర్వహించనున్న 'చలో యాదగిరిగుట్ట' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం వద్ద ఆవిష్కరించారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోస్టర్ ఆవిష్కరణ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఫోరం స్థాపించి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 27న యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి



ఆలయాన్ని ఉద్యమకారులు సందర్శించడంతో పాటు జిట్టా బాలకృష్ణ ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉద్యమకారుల భవిష్యత్ కార్యాచరణపై చర్చ, పలువురు వక్తల ప్రసంగాలు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి కృతజ్ఞత సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాల ఉద్యమకారులు ఉదయం 10 గంటలకు యాదగిరిగుట్టకు చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పోస్టర్ ఆవిష్కరణలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ నూనె రాజేశం ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి భక్తుల శంకర్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు సిలివేరి సుధాకర్, దాసరి రామస్వామి, ఎన్. మల్లేశ్వరి, కీర్తి లక్ష్మీనారాయణ, సైండ్లా బాపు, ఆరెందల ప్రకాష్, ఆవునూరి నర్సయ్య, సముద్రాల తిరుపతి, కొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ల దోపిడీకి అడ్డుకట్ట వేయండి

రాష్ట్ర వ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు,వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్ లు అమాయక ప్రజలను నిట్ట నిలువునా ముంచుతూ కొట్లాధి రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీ చేస్తూ వున్నారు. మన రాష్ట్రము లోని నగరాలలో,పట్టణాలు,మండలాల లో వీరి అవినీతి కి అడ్డు అదుపు లేదు.వివిధ సీజన్ లలో ప్రజలు ముఖ్యంగా మలేరియా,డెంగీ,టైఫాయిడ్,తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్ యం. డి డాక్టర్ లను ఆశ్రయించడం తో ప్రతీ వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్ని రకాల పరీక్షలు చేయాలని తమకు అనుకూలంగా వున్న ప్రైవేట్ ల్యాబులు,కి పంపుతూవున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఆటు డాక్టర్లకు తమ తమ ల్యాబు ల నుండి కమీషన్ పొందుతూ వున్నారు.పరీక్షలు లో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్న కనీసం అయిదు వందల నుండి రెండు వేల రూపాయల మందులు రాస్తూ అటు మెడికల్ షాపుల లో ఆదాయాన్ని కూడా పొందుతూ వున్నారు.కోన్ని ల్యాబ్ లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్త కణాలు ప్లేట్ లెట్స్ సంఖ్య తక్కువగా ఉన్నట్లు మరికొన్ని పెద్ద ఆసుపత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికం గా వున్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తూ వున్నాయి.ఆయా ల్యాబ్ లలో వానిని చూసి నిర్ధారించే పాథాలజీ డాక్టర్లు, మరియు ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రామాణికంగా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తూ వున్నారనే ఆరోపణలు విన వస్తూ వున్నాయి. సర్కారు ఆదేశాలను తుంగలో తొక్కి వారు రోగుల్లో భయాన్ని. కల్గిస్తూ అక్రమంగా అందిన కాడికి దోచుకుంటూ వున్నారు.అవసరం లేకున్నా డాక్టర్లు స్కానింగ్ తప్పని సరని రోగులను కోరుతూ బలవంతం గా చేయిస్తూ వున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్,ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేశారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకుండా సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్యుల జేబు చిల్లు పడుతుంది. అయితే ఇది ఈ దోపిడీ పర్వం పై ప్రజల ఇబ్బందుల పై గతంలో అధికారులుస్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలనుసైతం తుంగలో తొక్కుతున్నారు. నియమ నిబంధనలనుసైతం పెడచెవినపెడుతూ స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్ లను నిర్వహిస్తున్నారు. రాష్ట్రం లోని ప్రముఖ స్కాన్ సెంటర్ లలో,ల్యాబ్ లలో అడ్డగోలు బిల్లులను తీసుకుంటూ ఆర్థిక దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీ బిల్లులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తూ వున్నాయి.. కోట్లాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం ఇటు ప్రజలను అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ లోపం తూతూ మంత్రంగా కనబడుతుంది. ఇక సంబంధిత అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో అలవాటుపడి ఎవరికీ ఏ మైతే తమకేంటి, తమజేబులు నిండితే చాలుఅన్నట్లుగా వ్యవహరిస్తుండడం అత్యంత దారుణమైన సిగ్గుచేటు చర్యగా ప్రజలు అభివర్ణిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో అన్ని జిల్లాలలో,పట్టణ కేంద్రాలలో వున్న స్కానింగ్ సెంటర్స్,ప్రైవేట్ ల్యాబ్ లలో జరుగుతూ వున్న ఈ మోసాన్ని ప్రభుత్వము, సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారం కి అడ్డు కట్ట వేయాల్సిన భాధ్యత ఏంతో వుంది.

కామిడి సతీశ్ రెడ్డి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా.
9848445134.

# చిల్లర, శిఖండి రాజకీయాలు మానుకోవాలి

- డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు
- అభం శుభం తెలియని చిన్నారులతో అట్టిపెట్టుకొని రాజకీయమా?

**(జోర్దార్ అసెంబ్లీ బ్యూరో చీఫ్)**పెంచికల్‌పేట్--సలుగుపల్లి మధ్య బీటీ రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతుల విషయంలో ఏర్పడిన అడ్డంకిని పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.

ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి ఈ రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ఫైల్ ముందుకు కదులుతోందని, ఫారెస్ట్, ఆర్అండ్‌బీ అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన అనుమతుల ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

రోడ్డు సమస్యపై బీఆర్ఎస్ నాయకులు చేపడుతున్న ఆందోళనలపై డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తీవ్రంగా స్పందించారు. "చిల్లర,



శిఖండి రాజకీయాలు మానుకోవాలి" అని ఆయన అన్నారు. చిన్నపిల్లలను రోడ్డుపై కూర్చోబెట్టి రాజకీయాలు చేయించడం సరికాదని పేర్కొన్నారు.

"అభం శుభం తెలియని చిన్నారులతో రాజకీయమా?" అని ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే నాయకులే స్వయంగా రోడ్డుపై కూర్చొని నిరసన చేపట్టాలని అన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు కోనేరు కోనప్ప గత పదేళ్లలో ఈ రోడ్డుకు ఎందుకు మరమ్మతులు చేయించలేదని, కనీసం తట్టెడు మట్టి కూడా ఎందుకు వేయించలేదని హరీష్ బాబు ప్రశ్నించారు. గతంలో సమస్యను పరిష్కరించకుండా ఇప్పుడు ఆందోళనలు చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆయన విమర్శించారు.

తాను కూడా ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేనని పేర్కొన్న హరీష్ బాబు, ప్రజా సమస్య పరిష్కారం కోసం అవసరమైతే హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి నివాసం ఎదుట కలిసి ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

అయితే చిన్నారులను అడ్డం పెట్టుకుని రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం మాత్రం సరికాదని అన్నారు.

ఫారెస్ట్, ఆర్అండ్‌బీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను పూర్తి చేస్తున్నామని డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు స్పష్టం చేశారు. ఫైల్ ఇప్పటికే ముందుకు కదులుతోందని, అనుమతుల ప్రక్రియ పూర్తయిన అనంతరం రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజా సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా, వాటి పరిష్కారానికి సహకరించాలని ఆయన కోరారు.

ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకుని ప్రజల సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని హరీష్ బాబు విజ్ఞప్తి చేశారు.

# ఇక ఇంటికే పౌర సేవలు

- 'మీ ఇంటికే.. మీ సేవలు' ప్రారంభం --- ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్:** ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు, సేవా కేంద్రాల చుట్టూ తిరగకుండా అవసరమైన పౌర సేవలను నేరుగా ఇంటి వద్దే పొందేలా 'మీ ఇంటికే.. మీ సేవలు' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. తొలుత 70 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ప్రయోగాత్మకంగా నిర్వహించే కార్యక్రమంలో ఎదురయ్యే సమస్యలు, సాధ్యాసాధ్యాలను పరిశీలించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు.

**1100కు ఫోన్ చేస్తే సిబ్బంది ఇంటికే**

'మీ ఇంటికే.. మీ సేవలు' పొందాలనుకునే ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తమకు అనుకూలమైన సమయానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చు. నిర్ణయించిన సమయానికి సంబంధిత సిబ్బంది వినియోగదారుల ఇంటి వద్దకు చేరుకుని అవసరమైన సేవలను అందిస్తారు. ఈ విధానం ద్వారా ఆదాయ, నివాస, కుల




ధ్రువీకరణ పత్రాలతో పాటు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు వంటి వివిధ పౌర సేవలను పొందవచ్చు. అవసరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని కూడా ఇంటి వద్దనే అందజేస్తారు.

**రూ.600 సేవా రుసుము**

ఇంటి వద్ద సేవలు పొందేందుకు రూ.600 సేవా రుసుము చెల్లించాల్సి ఉంటుంది. సర్టిఫికెట్‌కు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన రుసుమును అదనంగా చెల్లించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.

ప్రజలకు సమయం, శ్రమను ఆదా చేయడంతో పాటు సేవా కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పౌర సేవలను మరింత సులభంగా, వేగంగా ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు.

## రిమ్స్ లో సందర్శించిన
# టిఆర్ఎస్ అధినేత కవిత

**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**నిన్న రిమ్స్ ఆస్పత్రిలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనను పూర్తిగా తెలుసుకోవడం కోసం ఈరోజు టిఆర్ఎస్ పార్టీ అధినేత కవిత రిమ్స్ ఆస్పత్రిని సందర్శించడం జరిగింది. ప్రభుత్వ వైఫల్యం వల్లనే ఈ అగ్నిప్రమాదం సంభవించిందని తీవ్రంగా ప్రభుత్వాన్ని దూషించడం జరిగింది. అలాగే మరణించిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ వారి ఇళ్లను కూడా సందర్శించి చనిపోయిన పిల్లల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి సహాయార్థం పార్టీ తరఫున 50 వేల రూపాయలను అందించడం జరిగింది.

చనిపోయిన ప్రతి పిల్లలకు కుటుంబాలకు 50 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. రిమ్స్ ఆస్పత్రిలో ఉన్న అన్ని సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించ నట్లయితే తమ టిఆర్ఎస్ పార్టీ తగిన జవాబు చెబుతుందని తెలపడం జరిగింది. అలాగే అదిలాబాద్ గిరిజన ప్రాంతాలకు రోడ్లు మరియు రవాణా వ్యవస్థ సరిగా లేని కారణంగా అక్కడి గర్భిణులు చాలా ఇబ్బంది పడుతున్నారని



పలువురు ప్రాణాలు కూడా కోల్పోయారని టిఆర్ఎస్ పార్టీ అధినేత కవిత ఆందోళన వ్యక్తం చేశారు

పెండింగ్ లో ఉన్న హెల్త్ బిల్లులు త్వరలో రిలీజ్ చేయాలని గిరిజన ప్రాంతాల్లో రోడ్ల సమస్యను త్వరగా తీర్చాలని నెల రోజుల్లో పనులు పూర్తి చేయకపోతే అదిలాబా దును ముట్టడి చేస్తామని హెచ్చరించడం జరిగింది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్

- కరీంనగర్‌లో టీఆర్‌పీ 'సుమార్గ' ఆధ్వర్యంలో ఎస్ఐ, పీసీ, ఎఫ్‌బీఓ శిక్షణ ప్రారంభం
- ఆర్థిక పరిస్థితి అడ్డంకి కాకూడదు.. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా ముందుకు సాగాలి: మాదం రజిని కుమార్
- పట్టుదలే భవిష్యత్తును నిర్ణయిస్తుంది: మొహమ్మద్ అఖిల్ పాషా




**(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)**నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో శిక్షణ అందించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'టీఆర్‌పీ సుమార్గ' ఉచిత కోచింగ్ కార్యక్రమం బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రారంభమైంది. ఎస్ఐ, పీసీ, ఎఫ్‌బీఓ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించే ఈ కార్యక్రమాన్ని టీఆర్‌పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కోచింగ్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల నుంచి అప్లికేషన్లను స్వీకరించారు.

ఈ సందర్భంగా మాదం రజిని కుమార్ మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణతో పాటు నిరంతర సాధన అవసరమన్నారు. ప్రైవేట్ కోచింగ్ కేంద్రాల ఫీజులు పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు భారంగా మారుతున్న నేపథ్యంలో ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఉపయోగకరమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మాక్ టెస్టులు రాయడం, సమయపాలన పాటించడం ద్వారా తమ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.

**ఆర్థిక పరిస్థితి అడ్డంకి కాకూడదు**

టీఆర్‌పీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకునే సమయంలో తాను ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసుకున్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రతిభ ఉన్న పలువురు విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారని, వారికి తన వంతుగా సహాయం అందించాలనే ఉద్దేశంతో ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

కోచింగ్ ఫీజులు చెల్లించలేని విద్యార్థులు కూడా నాణ్యమైన శిక్షణ పొందుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్నదే తన లక్ష్యమన్నారు. విద్యార్థులు తమ ఆర్థిక పరిస్థితిని చూసి నిరుత్సాహపడకుండా "నా పరిస్థితి కాదు.. నా పట్టుదలే నా భవిష్యత్తును నిర్ణయిస్తుంది" అనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఒక విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తే ఆ కుటుంబ భవిష్యత్తు మారుతుందని, విద్యార్థులకు తన వంతు సహకారం కొనసాగిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఐఏఎస్ అకాడమీ అకడమిక్ డైరెక్టర్ కరీమ్ రోజ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పూజారి సత్తన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, మహిళా అధ్యక్షురాలు రాచూరి అరుణాదేవి, కార్యదర్శి ఇశ్రత్ షావాలి, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ వాజిద్, ప్రధాన కార్యదర్శి అంకుష్ షావాలి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్షత్ బిన్ అలీ, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జింక లావణ్య, రాష్ట్ర యువజన సహాయ కార్యదర్శి మహబూబ్ అలీ, పెద్దపల్లి కార్మిక అధ్యక్షుడు ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిగుర్ల మోహన్, జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్, మండలాల అధ్యక్షులు, యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, కోచింగ్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో మాజీ కౌన్సిలర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో
# వినాయక శోభాయాత్ర



**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:** శాంతినగర్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో వినాయక శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు, యువత పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల నినాదాలతో శాంతి నగర్ పరిసరాలు సందడిగా మారాయి. అనంతరం వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు, స్థానికులు ఏర్పాట్లు చేశారు.

# ఉత్తనూరులో మండల స్థాయి
# పోషణ మాసం



**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:**పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఉత్తనూరు గ్రామంలో బుధవారం మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో జ్యోతి హాజరయ్యారు. సీడీపీవో ఆకాశదీప్తి ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, తల్లులకు పోషకాహారం, ఆరోగ్యం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కృష్ణవేణి, దేవేంద్రమ్మ, తెల్లమ్మ, హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన జ్యోతితో పాటు గర్భిణులు, బాలింతలు, తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగాలంటే ఇలా చేయండి..

బరువు తగ్గడం చాలామందికి సాధారణ లక్ష్యంగా ఉన్నప్పటికీ, ఆరోగ్యకరమైన బరువును పెంచుకోవడం కూడా కొందరికి సవాలుగానే ఉంటుంది. వేగవంతమైన జీవక్రియ, ఒత్తిడి, కొన్ని ఆరోగ్య సమస్యలు వంటి కారణాలతో కొంతమందికి బరువు పెరగడం కష్టంగా ఉంటుంది. బరువు పెరగాలంటే శరీరం ఖర్చు చేసే శక్తి కంటే ఎక్కువ కేలరీలను ఆహారం ద్వారా తీసుకోవడం ప్రధానమైన అంశం. అయితే కేవలం ఎక్కువగా తినడం వల్ల పెరిగిన బరువులో కొవ్వు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అందుకే ఆరోగ్యకరమైన కండర ద్రవ్యరాశి పెరగడానికి వ్యాయామం కూడా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.






**బరువులతో చేసే వ్యాయామాలు..**

ముఖ్యంగా బరువులతో చేసే వ్యాయామాలు, శరీర బరువుతో చేసే వ్యాయామాలు కండరాల నిర్మాణానికి సహాయపడతాయి. కొవ్వుతో పోలిస్తే కండరాలు ఎక్కువ సాంద్రత కలిగి ఉంటాయి. కాబట్టి క్రమం తప్పకుండా బలవర్ధక వ్యాయామాలు చేయడం ద్వారా పెరిగే బరువు కండరాల రూపంలో ఉండేలా చూసుకోవచ్చు. వారానికి కనీసం రెండు నుంచి మూడు రోజులు బలవర్ధక వ్యాయామాలు చేయడం ఉపయోగకరంగా ఉంటుంది. క్రమంగా బరువులు, పునరావృతాలు లేదా వ్యాయామాల సంఖ్యను పెంచడం ద్వారా కండరాల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి.

**ప్రోటీన్లను తీసుకోవాలి..**

బరువు పెరగాలనుకునే వారు రోజువారీ అవసరానికి అదనంగా సుమారు 300 నుంచి 500 కేలరీలు తీసుకోవడం ద్వారా నెమ్మదిగా, నియంత్రిత పద్ధతిలో బరువు పెరగవచ్చు. రోజులో ఎక్కువసార్లు భోజనం, ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం, తగినంత ప్రోటీన్ తీసుకోవడం ముఖ్యం. కండరాల పెరుగుదలకు శరీర బరువులో ప్రతి కిలోగ్రాముకు రోజుకు సుమారు 1.6 నుంచి 2.2 గ్రాముల ప్రోటీన్ అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. గింజలు, విత్తనాలు, అవకాడో, తక్కువ కొవ్వు ఉన్న మాంసాహారం, పాల ఉత్పత్తులు, సంపూర్ణ ధాన్యాలు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి.

**కార్డియోతో మేలు..**

బరువు పెరగాలనుకునే వారు అధిక తీవ్రతతో చేసే కార్డియో వ్యాయామాలను పరిమితంగా ఉంచడం మంచిది. ఎక్కువగా కార్డియో చేయడం వల్ల తీసుకున్న అదనపు కేలరీలు ఖర్చైపోయే అవకాశం ఉంటుంది. అయితే మితమైన స్థాయిలో కార్డియో చేయడం మొత్తం ఆరోగ్యాన్ని, శారీరక దృఢత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. స్క్వాట్స్, డెడ్‌లిఫ్ట్స్, భుజాలపైకి బరువులు ఎత్తడం, రోయింగ్ వంటి ఒకేసారి అనేక కండర సమూహాలకు పని కల్పించే వ్యాయామాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

ఆహారం, వ్యాయామం ఉన్నప్పటికీ బరువు పెరగడం కష్టంగా ఉంటే వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఆహార ప్రణాళిక కోసం పోషకాహార నిపుణులను సంప్రదించడం మంచిది

# ప్రత్యేక సదరం శిబిరాన్ని తనిఖీ చేసిన
# జిల్లా కలెక్టర్



**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:**గద్వాల జిల్లా కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మానసిక వైకల్యం ఉన్న దివ్యాంగుల కోసం నిర్వహించిన రెండు రోజుల ప్రత్యేక మెగా సదరం శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం పరిశీలించారు. శిబిరంలో వైద్య పరీక్షలు, ధ్రువపత్రాల జారీ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులైన దివ్యాంగులందరికీ నిబంధనల ప్రకారం సదరం ధ్రువపత్రాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

శిబిరానికి హాజరు కాలేని వారు నిర్దేశిత రోజుల్లో ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని సూచించారు.

ప్రతి అర్హుడికి సదరం ధ్రువపత్రం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కమలాపూర్‌లో సీబీనాట్ యంత్రం
# ఏర్పాటుపై పరిశీలన




**కమలాపూర్ జోర్దార్ ప్రతినిధి:**కమలాపూర్ ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేసేందుకు సీబీనాట్ యంత్రం ఏర్పాటు చేయడానికి అధికారులు పరిశీలన చేపట్టారు. హనుమకొండ ఇంచార్జ్ డీటీసీవో, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, మాధవరెడ్డి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి యంత్రం ఏర్పాటుకు అవసరమైన గది, విద్యుత్, ఇతర వసతులను పరిశీలించారు.

అనంతరం గణేష్ నిమజ్జనం సందర్భంగా వైద్య, ఆరోగ్య, పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించి అత్యవసర వైద్య సేవలు, తాగునీరు, మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ చందు నాయక్, డాక్టర్ నాగరాజు, హెల్త్ సూపర్వైజర్ అమృత, డాక్టర్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

# జుట్టు నిస్తేజంగా కనిపిస్తుందా..
# అనేక జుట్టు సమస్యలకు నీళ్లే కారణమా..?

జుట్టు మెరుపు తగ్గడానికి షాంపూ, కాలుష్యం, హెయిర్ డ్రైయర్ లేదా ఇతర వేడి పరికరాలనే చాలామంది కారణాలుగా భావిస్తారు. అయితే ప్రతిరోజూ జుట్టును నల్లా నీటితో కడగడం కూడా జుట్టు నాణ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నీటిలో కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ఇలాంటి నీటిని హార్డ్ వాటర్‌గా పిలుస్తారు. నీటిలోని ఖనిజాలు జుట్టు తంతువులపై పేరుకుపోవడం వల్ల జుట్టు క్రమంగా మెరుపును, మృదుత్వాన్ని కోల్పోయి పొడిబారినట్లు, గరుకుగా కనిపించే అవకాశం ఉంటుంది.



**హార్డ్ వాటర్‌తో కడిగితే..**

హార్డ్ వాటర్‌తో జుట్టును పదేపదే కడగడం వల్ల జుట్టు తంతువులపై ఖనిజాల పొర పేరుకుపోయే అవకాశం ఉంటుంది. ఫలితంగా జుట్టు నిస్తేజంగా మారడంతోపాటు దాని పరిమాణం తగ్గినట్లు కనిపిస్తుంది.

జుట్టు పొడిబారడం, చిక్కులు పడటం, ఎక్కువగా ఫ్రిజ్జీగా మారడం, జుట్టు తెగిపోవడం వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి. అలాగే షాంపూ సరిగా నురుగు రాకపోవడం కూడా నీటి నాణ్యతకు సంబంధించిన సంకేతంగా ఉంటుంది.

రంగు వేసిన జుట్టు, పొడిబారిన జుట్టు లేదా వంకర జుట్టు ఉన్నవారిలో ఈ ప్రభావం మరింత స్పష్టంగా కనిపించే అవకాశం ఉంది.

**రోజూ తలస్నానం చేస్తే..**

రోజూ జుట్టు కడగడం వల్లనే సమస్య వస్తుందని చెప్పలేమని, జుట్టు రకం, నీటి నాణ్యత వంటి అంశాలపై ప్రభావం ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

అయితే హార్డ్ వాటర్‌కు నిరంతరం గురికావడం వల్ల జుట్టు విరిగిపోవడం, నాణ్యత తగ్గడం, కొంతమందిలో జుట్టు రాలడం పెరిగే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

సాధారణంగా రోజుకు సుమారు 100 వెంట్రుకలు రాలడం సహజమే అయినప్పటికీ, నీటి నాణ్యతతోపాటు ఇతర కారణాలు కూడా జుట్టు రాలడాన్ని ప్రభావితం చేసే వీలు ఉంది.

**జాగ్రత్తలు అవసరం..**

జుట్టును హార్డ్ వాటర్ ప్రభావం నుంచి కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైనప్పుడు క్లారిఫైయింగ్ షాంపూను ఉపయోగించడం, బాత్‌రూమ్‌లో షవర్ ఫిల్టర్ ఏర్పాటు చేసుకోవడం, జుట్టుకు క్రమం తప్పకుండా డీప్ కండిషనింగ్ చేయడం వంటి చర్యలు ఉపయోగపడతాయి.

వీలైతే జుట్టు కడగడానికి ఫిల్టర్ చేసిన నీటిని ఉపయోగించడం కూడా ఒక మార్గం.

ఈ జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ జుట్టు విపరీతంగా పొడిబారడం, నిస్తేజంగా మారడం లేదా అధికంగా రాలడం కొనసాగితే చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించడం మంచిది

# జడల్ పేట రామాలయం
## వినాయక లడ్డూ 40,116 రూపాయలు



**భూపాల్ పల్లి జోర్దార్ ప్రతినిధి:**భూపాల్ పల్లి జిల్లా చిట్యాల మండలము జడల్ పేట రామాలయంలోని వినాయక లడ్డు వేలం పాట హోరాహోరిగా సాగింది

ఈ వేలం పాటలో గుడి వెంకట్ రెడ్డి 40,116 పాడి లడ్డూ చేజిక్కించు కున్నారు. సుధగని ప్రభాకర్ లడ్డూ వేలం పాటను మైకు ద్వారా నిర్వహించారు.

ఓగణపతి కమిటీ కార్యవర్గం వెంకట్ రెడ్డి ని అభినందించారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
గురువారం,
సెప్టెంబర్ 24 2026



# ఇది ఎల్ నినో కాదు.. కాంగ్-నినో: రాష్ట్రంలో కరెంట్ కోతలపై కేటీఆర్

**హైదరాబాద్ :**రాష్ట్రంలో కరెంట్ కోతలకు 'కాంగ్-నినో' కారణమన్న కేటీఆర్ కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయిందంటూ ప్రభుత్వానికి చురకసింగరేణి నుంచి 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆరోపణ జెన్‌కో వద్ద బొగ్గు నిల్వలు లేవని, థర్మల్ ప్లాంట్లు మూసేశారని విమర్శ రైతులకు 24 గంటల విద్యుత్ హామీని నెరవేర్చాలని డిమాండ్ రాష్ట్రంలో నిరంతరాయంగా విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది 'ఎల్ నినో' ప్రభావం కాదని, పాలకుల అసమర్థత వల్లే తలెత్తిన 'కాంగ్-నినో' (కాంగ్రెస్ నినో) అని ఆయన ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు.



"కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యుత్ కోతలు తప్పవని తాము ముందే హెచ్చరించామని, ఇప్పుడు అదే నిజమవుతోందని" కేటీఆర్ పేర్కొన్నారు. "కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది" అంటూ ఆయన ప్రభుత్వానికి చురకలంటించారు. బీఆర్‌ఎస్ హయాంలో విద్యుత్ వ్యవస్థ అత్యంత పటిష్ఠంగా నడిచిందని, కానీ కాంగ్రెస్ పాలనలో పరిస్థితి దారుణంగా మారిందని విమర్శించారు. అనేక సబ్‌స్టేషన్ల పరిధిలో రోజుకు 6 గంటలకు మించి విద్యుత్ సరఫరా కావడం లేదని పత్రికల్లో వస్తున్న కథనాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. విద్యుత్ కోతలకు ప్రభుత్వం ఎల్ నినోను సాకుగా చూపుతోందని, అయితే అసలు కారణం ప్రభుత్వ వైఫల్యమేనని కేటీఆర్ ఆరోపించారు. జెన్‌కో వద్ద తగినంత బొగ్గు నిల్వలు లేవని, సింగరేణి నుంచి ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. బొగ్గు అందుబాటులో ఉన్నప్పటికీ థర్మల్ విద్యుత్ కేంద్రాలను, నీరు లేదన్న సాకుతో జల విద్యుత్ కేంద్రాలను మూసివేశారని దుయ్యబట్టారు. రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామన్న హామీని ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## భారీ వర్షానికి దెబ్బతిన్న చార్మినార్.. ఊడిపడిన ప్లాస్టరింగ్



**హైదరాబాద్ :**భాగ్యనగరంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో చారిత్రక కట్టడం చార్మినార్ స్వల్పంగా దెబ్బతింది. మంగళవారం రాత్రి పాతబస్తీలో సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వానకు లాడ్ బజార్ వైపు ఉన్న మినార్ ప్లాస్టరింగ్ పెచ్చులు ఊడి కిందపడ్డాయి. ఈ ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది.సమాచారం అందుకున్న చార్మినార్ భద్రతా సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, కిందపడిన ప్లాస్టరింగ్ శకలాలను తొలగించారు. మంగళవారం సాయంత్రం నగరంలో 37.3 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ భారీ వర్షం కారణంగానే మినార్ ప్లాస్టరింగ్ ఊడిపడి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.ఈ ఘటనపై భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారులు స్పందించారు. ఎడమవైపు మినార్ కింద ఉన్న గోడ వెలుపలి భాగం కొంత బలహీనపడటంతో భారీ వర్షానికి ప్లాస్టరింగ్ రాలిపోయిందని వారు తెలిపారు. దెబ్బతిన్న భాగానికి మరమ్మతులు నిర్వహించేందుకు ఇప్పటికే టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు.ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల్లో అత్యధికంగా సంగారెడ్డిలో 82.8 మి.మీ వర్షపాతం నమోదైంది. మరోవైపు, ఈ నెల 26వ తేదీ శనివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చార్మినార్‌తో పాటు ఇతర చారిత్రక కట్టడాల వద్ద అప్రమత్తంగా ఉండాలని అధికారులు నిర్ణయించారు.

## ఇది ముమ్మాటికి జూరాల రైతుల విజయం



**జూరాల :**జూరాల ఆయకట్టుకు సాగునీటి కోసం రైతులు చేసిన పోరాటం ఫలించిందని మాజీ మంత్రి డా.సి. లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎనిమిది రోజుల రైతుల ఆందోళనలకు ప్రభుత్వం తలొగ్గిందని ఇది ముమ్మాటికి రైతుల విజయమన్నారు. ప్రాజెక్టులో నీళ్లు ఉన్నప్పటికి రైతులను కాంగ్రెస్ సర్కార్ అనవసరంగా గందరగోళానికి గురిచేసిందన్నారు. సడన్‌గా నీటి విడుదల బంద్ చేయడంతో పంటలు ఎండిపోతాయనే భయం రైతులను వెంటాడిందన్నారు.
ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల జూరాల వద్ద ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేసిందని వానాకాలం సాగు పూర్తి అయ్యే వరకు నీళ్లు విడుదల చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజకీయాలతీతంగా రైతులకు మద్దతుగా నిలుస్తుందని అందుకే నిన్న ధర్నాకు పిలుపునిచ్చిందన్నారు. కృష్ణా నదిలో వరద ప్రారంభమైనపుడు కూడా బీఆర్ఎస్ ధర్నా పిలుపుతోనే రైతులకు సాగునీరు వచ్చిందని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.

# ఆదిలాబాద్ రిమ్స్ పిల్లల వార్డులో ఏసీ పేలిన ఘటన - ఐదుకు చేరిన మృతుల సంఖ్య

**ఆదిలాబాద్:** రిమ్స్ ఆసుపత్రిలో పిల్లలవార్డులోని నియోనాటల్ స్పెషల్ కేర్ యూనిట్- ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఘటనలో మృతిచెందిన చిన్నారుల సంఖ్య ఐదుకు చేరింది. ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్‌కు చెందిన దుర్గబాయి బిడ్డ రిమ్స్‌లో మృతి చెందారు. ఇంద్రవెల్లి మండలం దుబ్బగూడకు చెందిన నాగుబాయి బిడ్డను నిర్మల్‌కు తరలిస్తుండగా మృత్యువాత పడ్డారు.
సోమవారం అర్ధరాత్రి రిమ్స్? ఆస్పత్రిలో ఏసీ పేలి దట్టంగా పొగ అలముకుంది. ఆ సమయంలో ఇంక్యూబెటర్లలో 27 మంది పసికందులు చికిత్స పొందుతుండగా, పొగ కారణంగా వారికి ఊపిరి ఆడని పరిస్థితి నెలకొంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, వైద్యాధికారులు, అద్దాలను పగలగొట్టి పసికందులను బయటకు తీసుకొచ్చారు. అప్పటికే ఇచ్చోడకు చెందిన సలీం ఐదురోజుల చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. అనంతరం మరో చిన్నారి కూడా ప్రాణాలు విడిచింది. పరిస్థితి విషమంగా ఉన్న 20 రోజుల చిన్నారిని



నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ చిన్నారి మృతి చెందింది. తాజాగా మృతిచెందిన పసికందుల సంఖ్య ఐదుకు చేరింది.ఏసీ పేలి కలకలంఅర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా ఏసీ పేలిపోవటం కలకలం సృష్టించింది. ఈ ఘటనతో ఉలిక్కిపడిన సిబ్బంది హాహాకారాలతో భయానక వాతావరణం నెలకొంది. ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో రౌండ్స్‌కు వచ్చిన డైరెక్టర్ జైసింగ్ విషయం తెలుసుకొని సిబ్బంది సహా అంబులెన్స్ డ్రైవర్లతో కలిసి ఎన్ఐసీయూ వెళ్లగా ఊపిరి ఆడనీయకుండా దట్టమైన పొగ అలముకుంది. ఈ ఘటన గురించి తెలుసుకున్న కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ హుటాహుటిన రిమ్స్ ఆసుపత్రికి చేరుకున్నారు. దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను ఓదార్చే ప్రయత్నం చేశారు."నేను ఒక పేషెంట్?ను చూడటానికి వచ్చాను. ఆస్పత్రి డైరెక్టర్?తో మాట్లాడుతున్న క్రమంలో ఒక నర్సు వచ్చి బ్లాస్ట్? అయ్యి పొగ వస్తుందని చెప్పడంతో అందరం లోపలికి వెళ్లాం. అప్పటికే నల్లటి పొగ కమ్ముకుంది. మొత్తం చీకటిగా ఉంది. కరెంటు కూడా లేదు. కొంతమంది పసిపిల్లలను బయటకు తీసుకొచ్చాం. పొగ కారణంగా మా దుస్తులు మొత్తం నల్లగా అయ్యాయి" - సంతోశ్?, ప్రత్యక్ష సాక్షి, ఆదిలాబాద్‌ఘటనపై విచారణకు సీఎం ఆదేశంఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. చికిత్స పొందుతున్న మిగిలిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు దారితీసిన కారణాలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఆసుపత్రుల్లో భద్రతా చర్యలను పటిష్ఠం చేయాలని ఆదేశించారు. పలువురు మంత్రులు సైతం రిమ్స్ ఘటనపై విచారం వ్యక్తం చేశారు.ఆసుపత్రిని పరిశీలించిన మంత్రి దామోదర ప్రమాదం దృష్ట్యా వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా రిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. ముగ్గురు చిన్నారుల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై కమిటీ వేశామన్న మంత్రి, నివేదిక వచ్చిన అనంతరం కార్యాచరణ చేపడతామన్నారు.

# హీరో నాని వినతిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి - స్థానికంగా దరఖాస్తు చేసుకోవాలని సూచన

**హైదరాబాద్:**హీరో నాని వినతిపై ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి స్పందించారు. భద్రతా మార్గదర్శకాలను గౌరవిస్తున్నందుకు నానికి అభినందనలు తెలిపారు. ప్రతిభావంతుడైన తెలంగాణ యువ దర్శకుడు శ్రీకాంత్ తీసిన చిత్రం పట్ల మీ నిబద్ధతను అభినందిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. ప్రీమియర్? షో చూసేందుకు అనుమతి కోసం స్థానిక పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సీఎం సూచించారు. దానిని పరిశీలించి అక్కడి పోలీసులే నిర్ణయం తీసుకుంటారని నానికి ఎక్స్? వేదికగా సీఎం తెలిపారు.అసలు ఏం జరిగిందంటే?హైదరాబాద్?లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్యా థియేటర్?లో తన సినిమా 'ది ప్యారడైజ్' ప్రీమియర్ షో చూసేందుకు అనుమతి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నటుడు నాని మంగళవారం ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే.
ప్రీమియర్ షో కోసం థియేటర్‌కు వెళ్లాలనుకుంటు న్నట్లు తెలిపిన నాని ప్రేక్షకులతో కలిసి సినిమాను ఆస్వాదిం చాలని ఆశపడుతున్నట్లు తెలిపారు. ప్రేక్షకుల స్పందనను ప్రత్యక్షంగా చూస్తేనే నటుడిగా తనకు తృప్తి అని, అన్ని నిబంధనలు, భద్రతా చర్యలను పాటిస్తానని స్పష్టం చేశారు. తన అభ్యర్థనను సీఎం, సినిమాటోగ్రఫీ మంత్రి పరిశీలిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు."సినిమాను అమితంగా ప్రేమించే ఒక అభిమానిగా, మరీ ముఖ్యంగా చిన్నప్పటి నుంచే సినిమాను అత్యుత్తమ



స్థాయిలో ఆస్వాదించిన వ్యక్తిగా నేను ఈ విన్నపం చేస్తున్నాను. నాకు సినిమా అంటే, నాలాగే సినిమాను ప్రేమించేవారితో కలిసి చూడటమే. హైదరాబాద్‌లో ఆ అనుభూతికి 'హైదరాబాద్?లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. 'ది ప్యారడైజ్' సినిమా ప్రీమియర్ షో (సెప్టెంబర్ 23) కోసం ఆర్టీసీ క్రాస్ రోడ్స్?లోని థియేటర్‌ను సందర్శించి, మేము ఎవరి కోసం అయితే ఈ సినిమాను రూపొందించామో, ఆ ప్రేక్షకుల మధ్య కూర్చుని సినిమాను ఆస్వాదించాలని నేను కోరుకుంటున్నాను. ప్రేక్షకుల మధ్య కూర్చుని, సినిమా పట్ల వారి స్పందనను ప్రత్యక్షంగా అనుభవించడమే ఒక సినిమాను రూపొందించడంలో లభించే అత్యున్నత సంతృప్తి అని నేను నమ్ముతాను. అమలులో ఉన్న అన్ని ప్రోటోకాల్స్, భద్రతా మార్గదర్శ కాలను మేము ఖచ్చితంగా పాటిస్తాము. అదే మాకు అత్యంత ప్రాధాన్యతాంశం. నా విన్నపాన్ని మీరు సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాను" - నటుడు నాని ట్వీట్నటుడు అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2: ది రూల్' సినిమా స్పెషల్ ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో సంధ్యా థియేటర్ వద్ద ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యాడు. ఈ ఘటన 2024 డిసెంబర్ 4వ తేదీన చోటు చేసుకుంది. ఆ ఘటన తర్వాత ఏ నటుడు కూడా ప్రీమియర్ షోకు హాజరుకాలేదు. ఈ తరుణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుందుకు రేవంత్ రెడ్డిని 'ది ప్యారడైజ్' ప్రీమియర్ షో చూసేందుకు నాని అనుమతి కోరినట్లు తెలుస్తోంది.

## 'మొక్కలే మానవాళికి జీవనాధారం'



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 23 :**మొక్కలే మానవ మనుగడకు జీవనాధారమని బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ బానోత్ సరోజ అన్నారు. బుధవారం గ్రామంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హరితదినం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉప సర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ రహిత గ్రామం కోసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మనం నాటే మొక్క నేడు వృక్షంగా మారి స్వచ్ఛమైన ఆక్సిజన్‌తో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందన్నారు. అలాగే ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ను నిషేధించాలని, ప్లాస్టిక్ కారణంగా పచ్చదనానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉంటుందని ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, ఉపసర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వార్డుమెంబర్ అవినీటి నర్సయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ధర్నా.. సబ్‌స్టేషన్ ముట్టడి

**మహబూబ్ నగర్ :** అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం నాచహల్లి క్రిష్ణగిరి, పెద్దగూడెం తండా, సవాయిగూడెం గ్రామాలకు చెందిన రైతులు శనివారం సబ్‌స్టేషన్ సమీపంలో ఆందోళనకు దిగారు. వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే డీఈతో మాట్లాడించాలని రైతులు పట్టుబట్టారు. రైతులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు 13 గంటల పాటు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. . చేశారు. ఈ ఆందోళనలో రైతులతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కే మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ధర్మనాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దేగ మహేష్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, నారాయణ నాయక్, శంకర్ నాయక్, టికె నాయక్, సర్పంచ్ పద్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మహేష్, అంజి, రూప్ల నాయక్, గోవిందు నాయక్,శివ,ఆనంద్, తులసి రామకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్‌కు చేతగాక క్రాప్ హాలిడే వైపు దృష్టి

**నాగర్ కర్నూల్ :** కాంగ్రెస్ ప్రభుత్వానికి చేత గాక తెలంగాణలో క్రాప్ హాలిడే కు పరుగులు తీస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. చంద్రబాబుకు గురుదక్షిణగా శ్రీశైలం నీటిని పాలమూరు జిల్లాకు వదలడం లేదని విమర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ వైఫల్యం కారణంగా రైతాంగం కన్నీళ్లు పెడుతోందని అన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో 5 మోటార్లు ఉంటే ఒకటి, రెండు మహా అయితే మూడు మాత్రమే నడిపిస్తు న్నారని దుయ్యబట్టారు. 800 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం నియోజక వర్గానికి చంద్రబాబు నీళ్లను తరలిస్తుండగా ,సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో మాత్రం నీళ్లు పారించడం లేదని విమర్శించారు.



బీఆర్ఎస్ హయాంలో 30 ఏళ్లలో పూర్తి కానీ ప్రాజెక్ట్ లను పరుగులు పెట్టించాం. 26వేల ఎకరాల ఆయకట్టును ఆరున్నర లక్షల ఎకరాలకు పెంచామని స్పష్టం చేశారు. శ్రీశైలంలో నీళ్లు ఉన్నా ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సమ్మక్క బ్యారేజ్ కట్టి 365 రోజులు నీళ్లు ఎత్తిందని, దేవాదుల వద్ద ఎందుకు 8 గంటలు మాత్రమే నడుపుతున్నారని తెలిపారు. మూడేళ్లలో కట్టిన ఒక్క ప్రాజెక్ట్ పేరు చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి సవాల్ విసిరారు. కేవలం 8.8 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసి 88 టీఎంసీలు ఎలా చెబుతున్నారని నిలదీశారు. నెట్టెంపాడు, తుమ్మిళ్ల, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎవరు కట్టారో ప్రజలకు తెలుసని అన్నారు. కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని పేర్కొన్నారు. కరువు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. .కరువు వస్తే ప్రతి చుక్క నీళరు ఎత్తిపోసు కోవాలని సూచించారు. ప్యాకేజీ 3 పనులు యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేసి కరివెన వరకు రిజర్వాయర్లలో నీళ్లు నింపాలని డిమాండ్ చేశారు . ప్రతిపక్షాల మీద కమీషన్ లు వేయడం, లేదా 30శాతం కమిషన్ దండుకోవడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసని విమర్శించారు.

## రైలుపైకి ఎక్కి హైటెన్షన్ వైర్‌ను పట్టుకునేందుకు యత్నం.. రేణిగుంటలో ఉత్కంఠ



**తిరుపతి,** తిరుపతిలోని రేణిగుంట రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తి హల్ చల్ చేశాడు. రైలు పైకి ఎక్కి హైటెన్షన్ విద్యుత్ వైర్‌ను పట్టుకునేందుకు యత్నించడం తీవ్ర కలకలం రేపింది. సదరు వ్యక్తి తిరువనంతపురం – న్యూఢిల్లీ కేరళ ఎక్స్‌ప్రెస్‌లో నుంచి దిగి.. ప్లాట్‌ఫాంపై కేకలు వేస్తూ రైలు పైకి ఎక్కాడు. అక్కడ హైటెన్షన్ విద్యుత్ వైర్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించగా. ప్రమాదాన్ని గమనించిన వెంటనే రైల్వే అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఆపై ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ, ఫైర్ సిబ్బంది గంటపాటు శ్రమించి అతడిని సురక్షితంగా కిందకు దించడంతో పెను ప్రమాదం తప్పింది.అయితే విద్యుత్ సరఫరా నిలిపివేతతో కొద్దిసేపు రైళ్ల రవాణా నిలిచిపోయింది. 'నన్ను అరెస్ట్ చేస్తే 48 గంటల్లో కోర్టులో హాజరుపరచాలి', 'త్రీ స్టార్ ఆఫీసర్ మాత్రమే రావాలి' అంటూ నిందితుడు హల్‌చల్ చేశాడు. వ్యక్తికి మతిస్థిమితం లేదా లేక మద్యం మత్తులో ఉన్నాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనతో రేణిగుంట రైల్వే స్టేషన్‌లో కొద్దిసేపు ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

## అక్టోబర్‌లో స్థానిక ఎన్నికలు.. కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం: మంత్రి లోకేశ్

**అమరావతి, సెప్టెంబర్ 23:** స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈరోజు మంత్రులతో లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధమవ్వాలని.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలన్నారు. అక్టోబర్‌లో ఎన్నికలు జరుగుతాయని.. స్థానిక ఎన్నికలు జరగవనే అపోహలు ఎవరికీ వద్దని తెలిపారు. కోర్టు పెండింగులో ఉన్నవి కూడా త్వరితగతిన పరిష్కరించుకుని అన్నింటిలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఎన్నికలు వాయిదా పడాలన్న గొడ్డలి పార్టీ కుయుక్తులు పని చేయవన్నారు. పొత్తుల అంశంపై సమన్వయ కమిటీ, అధిష్ఠానం చర్చించి



నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.ఓర్వలేకే డీఎస్సీపై తప్పుడు ప్రచారాలు.విద్యా శాఖను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రల పట్ల తనతోపాటు సంబంధిత మంత్రులూ అప్రమత్తంగా ఉండాలని లోకేశ్ సూచించారు. గురువులపై గూండాలతో దాడులు చేయించే దుశ్చర్యకు గొడ్డలిపార్టీ పాల్పడిందని మండిపడ్డారు. శాప్ కార్యాలయం వద్దకు వచ్చి దాడులకు తెగపడి మీసాలు మెలేసినవారు.. పోలీసులు చట్టప్రకారం కేసులు పెట్టగానే పరారీలో ఉన్నారన్నారు. టీచర్లను కించపరుస్తూ ఎవరైనా దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. అధికారంలో ఉండి చేసిన అక్రమాలపై ఆధారాలతో ఒక్కో కుంభకోణం బయటకు వస్తుంటే, ఓర్వలేకే డైవర్ట్ రాజకీయాల కోసం నిరుద్యోగులకు మేలు చేసిన డీఎస్సీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్షాలపై..రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతుండటం శుభపరిణామమని లోకేశ్ అన్నారు. వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులకు సూచించారు. జలాశయాలు నింపుకునేందుకు ఇదో మంచి అవకాశమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## నీళ్లొదిలి మూడు వారాలైనా – వెలిగొండ నిర్వాసితుల్లో పునరావాస వెలితి

**వెలిగొండ:** ప్రాజెక్టు నుంచి నీరు వదిలి నల్లమలసాగర్ జలాశయం నింపుతున్నారు. తడారిన బీళ్లకు సాగునీళ్లొస్తున్నాయని రైతులు, గొంతెండిన ఊళ్లకు మంచినీళ్లు వస్తున్నాయని ప్రజలూ ఖుషీగా ఉన్నారు. మరి ఆ జల యజ్ఞాన్ని సాకారం చేయడానికి సర్వం త్యాగం చేసిన నిర్వాసితులు ఆనందంగా ఉన్నారా? పునరావాస ప్యాకేజీ దక్కినవారి సంగతి సరే! దక్కని వారి మాటేంటి? ఎందుకంటే ఇప్పటికీ నిర్వాసిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో పునరావాసం అమలు చేయలేదు. 1000కి పైగా కుటుంబాలకు ప్యాకేజీ దక్కలేదు. వారికి ఇంటి స్థలాలు చూపలేదు. గెజిట్‌లో పేర్లు లేక ఆందోళన చెందుతున్న వారిలో అర్హులను తేల్చి, ప్యాకేజీ అందించే ప్రక్రియ పూర్తికాలేదు. వెలిగొండ ప్రాజెక్టు ముంపు పరిధిలో మొత్తం 11 ఊళ్లలో 7321 కుటుంబాలు నివాసాలు కోల్పోయాని గుర్తించారు. ఈ మేరకు గతంలోనే గెజిట్



ప్రకటించారు. ఆగస్ట్ 31న నీరు విడుదల చేసే ముందు 6158 కుటుంబాలకు రూ.758.31 కోట్ల పునరావాస ప్యాకేజీ చెల్లించారు. నీరు వదులుతున్నారని మిగిలిన కుటుంబాలు గ్రామాలు ఖాళీ చేసి వెళ్లిపోయాయి. వాటిలో 1163 కుటుంబాలకు ప్యాకేజీ దక్కలేదు. నిజానికి ప్యాకేజీ అందించాకే వారిని ఖాళీ చేయించాల్సి ఉంది.ఇక 439 కుటుంబాల కోసం రూ.54.91 కోట్ల విలువైన బిల్లులు అప్‌లోడ్ చేసినట్లు మార్కాపురం జిల్లా అధికారులు పేర్కొంటున్నారు. ఇంకో 349 కుటుంబాలకు చెందిన బిల్లులు సీఎంఎఫ్‌ఎస్‌లో అప్‌లోడ్ అవుతున్నాయి. 185 కుటుంబాలకు సంబంధించి ఇప్పటికీ అవార్డు పాస్ కాలేదు. ఇక 172 కుటుంబాలకు పరిహారం పొందే అర్హత లేదని అధికారులు తేల్చారు. కోర్టు కేసులు, వివాదాలు పెండింగ్‌లో ఉన్నందున 18 కుటుంబాలకు పునరావాస ప్యాకేజీ చెల్లించలేదు.ఇళ్ల నిర్మాణమే కీలకం : పునరావాసంలో ఇళ్ల నిర్మాణమే కీలకం. ఇంటి స్థలం చూపించి, నిర్మాణ ఖర్చులు చెల్లిస్తే తామే ఇళ్లు కట్టుకుంటామని 3962 కుటుంబాలు అంగీకారం తెలిపాయి. ఈ ఆప్షన్ ఎంచుకున్న వారికి పట్టాలు అందించినా, సుంకేశుల గ్రామ నిర్వాసితులకే ఎవరి స్థలాలు ఎక్కడో చూపించారు. తోకపల్లి, గోగులదిన్నె, ఇందుట్ల కాలనీల్లో మాత్రమే సర్కార్? మౌలిక వసతులు కల్పించింది. ఇడుపుల 1, 2 గ్రామాల నిర్వాసితుల కోసం కలనూతల కాలనీలో మట్టి నింపి చదును చేస్తున్నారు. ఇంకా సౌకర్యాలు సమకూరలేదు. అక్కచెరువు తండా, గొట్టిపడియ నిర్వాసితుల కోసం ఇంటి స్థలాల హద్దు రాళ్లు పాతారు. స్థలాలు కేటాయించలేదు. గుణ్ణంచర్ల నిర్వాసితులకు ఇండ్లు నిర్మించడానికి 15 ఎకరాలను సేకరించాల్సి ఉంది.తమకు అన్యాయం జరిగిందన్న బాధిత కుటుంబాల్లో 1800 వరకు పునరావాస ప్యాకేజీకి అర్హమైనవిగా సర్కార్? గుర్తించింది. గెజిట్‌లో పేర్లు లేని వారిలో అర్హులను పరిశీలించేందుకు ఐదు ప్రత్యేక బృందాలను నియమించి, అర్జీలు పరిశీలించారు.

## బర్డ్ డైరెక్టర్ నియామకంపై హైకోర్టులో పిల్




**అమరావతి** :బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిసెర్చ్ అండ్ రీహాబిలిటేషన్ ఫర్ డిజేబుల్డ్(బర్డ్) ఆసుపత్రి డైరెక్టర్‌గా డాక్టర్ జి.జగదీశ్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని వ్యాజ్యంలో ప్రతివాదులుగా ఉన్న దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి, టీటీడీ ఈవో, చైర్మన్, బర్డ్ ట్రస్ట్ బోర్డు చైర్మన్, వ్యక్తిగత హోదాలో డాక్టర్ జగదీశ్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసాగిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానములు పరిధిలోని బర్డ్ ఆసుపత్రి డైరెక్టర్‌గా 72 ఏళ్ల డాక్టర్ జి.జగదీశ్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ చిత్తూరు జిల్లాకు చెందిన చెన్నూరు పెంచలయ్య హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం గురువారం విచారణకు రాగా పిటిషనర్ తరఫున న్యాయవాది దుగ్గిరాల సుభాష్ వాదనలు వినిపించారు. టీటీడీ సర్వీస్ నిబంధనల ప్రకారం డైరెక్టర్ పోస్టును డిప్యుటేషన్ లేదా పదోన్నతి ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుందన్నారు. పదవీ విరమణ చేసినవారిని డైరెక్టర్‌గా నియమించేందుకు సర్వీస్ రూల్స్ అనుమతించవన్నారు. టీటీడీ మార్గదర్శకాల ప్రకారం పదవీ విరమణ చేసిన ఉద్యోగులను నియమించాలంటే స్క్రీనింగ్ కమిటీ పరిశీలన, టీటీడీ బోర్డు ఆమోదం తప్పనిసరి అన్నారు. డాక్టర్ జగదీశ్ నియామకం విషయంలో ఈ ప్రక్రియను అనుసరించలేదని, ముఖ్యమంత్రి కార్యాలయం సిఫార్సుతో నియామకం జరిగిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. తీసుకున్న ధర్మాసనం కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

## సాయికృష్ణ కేసు.. హైకోర్టు విచారణపై స్టే విధించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసును సుప్రీం ధర్మాసనం సీరియస్‌గా తీసుకుంది. సాయికృష్ణ కేసులో ఏపీ డీజీపీ, విజయవాడ కమిషనర్లపై చర్యలు తీసుకోవాలంటూ వైసీపీ ఎంపీ గురుమూర్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈరోజు(బుధవారం) జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం విచారించింది. హైకోర్టులో దాఖలైన పిటిషన్లు అన్నింటినీ సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఏపీ హైకోర్టులో విచారణపై స్టే విధించింది. సుప్రీంకోర్టులో విచారణ ముగిసేంతవరకూ హైకోర్టులో విచారణను నిలిపివేస్తున్నట్లు అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.పోలీసు కస్టడీలో సాయికృష్ణ అదృశ్యమవడం చట్ట వ్యతిరేకమే అని జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం పేర్కొంది. సీల్డ్ కవర్‌లో కేసుకు సంబంధించిన వివరాలన్నింటినీ సెప్టెంబర్ 30వ తేదీలోగా సుప్రీంకోర్టుకు అందజేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతివాదులందరకీ నోటీసులను జారీచేసిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను అక్టోబర్ 12వ తేదీకి వాయిదా వేసింది.

## వైభవంగా శ్రీవారి చక్రస్నానం మహోత్సవం – భారీగా తరలివచ్చిన భక్తులు

**తిరుమల:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు బుధవారం అత్యంత పవిత్రమైన చక్రస్నాన మహోత్సవంతో చివరి ఘట్టానికి చేరుకున్నాయి. వరాహస్వామి పుష్కరిణి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామికి వేద మంత్రోచ్చారణల నడుమ స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం శుభముహూర్తంలో శ్రీవారి సుదర్శన చక్రాన్ని పుష్కరిణిలో జల ప్రవేశం చేయడంతో చక్రస్నాన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తెల్లవారుజామున నుంచే పుష్కరిణి వద్దకు తరలివచ్చారు. మలయప్పస్వామితో పాటు సుదర్శన చక్రానికి పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. తిరుమంజనం అనంతరం సుదర్శన చక్రాన్ని పుష్కరిణిలో జల ప్రవేశం చేయగా, భక్తులు గోవింద నామస్మరణలతో హర్షధ్వానాలు చేశారు. చక్రత్తాళ్వారుకు పుష్కరిణిలో అర్చకులు మూడుసార్లు స్నానం చేయించారు. అనంతరం భక్తులకు పుష్కరిణిలో పుణ్యస్నానాలకు అనుమతి కల్పించారు. పుష్కరిణిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తు



న్నారు. చక్రస్నానం పవిత్రత రోజంతా ఉంటుందని వేద పండితులు తెలిపారు. ప్రశాంతంగా, క్రమపద్ధతిలో పుణ్యస్నానాలు ఆచరించాలని టీటీడీ భక్తులకు విజ్ఞప్తి చేసింది.

చక్రస్నాన మహోత్సవం విశిష్టత ఏమిటంటే?: పురాణాల ప్రకారం వైకుంఠంలోని విరజా నది స్వామి కన్నా ముందే భువికి దిగి వచ్చి స్వామి పుష్కరిణిగా మారిందని విశ్వసిస్తారు. స్వామి తన జలక్రీడల కోసం స్వయంగా తెప్పించుకున్న ఈ పుష్కరిణి సకల పాపహారిణిగా ప్రసిద్ధి చెందింది.శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులు ముందుగా శ్రీవారి ఆలయానికి ఉత్తరంగా ఉన్న ఈ పుష్కరిణిలో స్నానంచేసి, స్వామి దర్శనానికి వెళ్ళాలనే నియమం ఉంది. తారకాసురుని వధించి బ్రహ్మ హత్యాదోషానికి గురైన సుబ్రహ్మణ్యస్వామి సైతం ఈ పుష్కరిణిలో స్నానం చేసి ఆ పాపాన్ని పోగొట్టుకున్నట్లు స్కంద పురాణం ద్వారా తెలుస్తోంది. ముల్లోకాలలోని సకల తీర్థాలు స్వామి పుష్కరిణిలోనే కలిసి ఉంటాయని స్వయంగా వరాహస్వామి, భూదేవికి వివరించినట్లు వరాహ పురాణం చెబుతోంది. అందుకే స్వామి పుష్కరిణిలో పవిత్ర చక్రస్నానం తర్వాతనే బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి."శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాం. అన్ని విభాగాల సమన్వయంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం. ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇదే స్ఫూర్తితో నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం. స్పందన వచ్చిందని" టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.చక్రస్నాన మహోత్సవంతో బ్రహ్మోత్సవాల ప్రధాన కార్యక్రమాలు ముగియగా, రాత్రి ధ్వజావరోహణంతో సాలకట్ల బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. గురువారం నుంచి తిరుమలలో ఆర్జిత సేవలు, ప్రివిలేజ్డ్ దర్శనాలు యథావిధిగా పునఃప్రారంభం కానున్నాయని టీటీడీ వెల్లడించింది. అదేవిధంగా అక్టోబర్ 12 నుంచి 20 వరకు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనుంది.

## 51 మంది వైసీపీ నేతలపై రౌడీ షీట్లు ఓపెన్ చేయాలంటూ ఆదేశాలు

**విజయవాడ :** విజయవాడ శాప్ కార్యాలయం వద్ద వైసీపీ శ్రేణుల
గతంలో టీడీపీ కేంద్ర కార్యాలయంపై కూడా దాడి

దేవినేని అవినాశ్ సహా 51 మందిపై రౌడీ షీట్లు తెరవాలని సీపీ ఆదేశంమంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంపై గతంలో దాడి కేసుతో పాటు ఇటీవల విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను తీవ్రంగా పరిగణిస్తూ విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. నగరం పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారంటూ ప్రతిపక్ష వైసీపీకి చెందిన ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సహా మొత్తం 51 మందిపై వెంటనే రౌడీషీట్లు తెరవాలని స్థానిక పోలీస్ స్టేషన్ల సీఐలను ఆదేశించారు. ఈ రౌడీషీటర్ల జాబితాలో వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఆ పార్టీ సీనియర్ నాయకుడు దేవినేని అవినాశ్, మాజీ ఫ్లోర్ లీడర్ అరవ సత్యం, మాజీ కార్పొరేటర్ కాలపాల అంబేద్కర్ సహా పలువురు ముఖ్య నాయకుల పేర్లు ఉన్నాయి. విజయవాడ పరిధిలోని భవానీపురం,



అజిత్‌సింగ్‌నగర్, నున్న, కృష్ణలంక, మాచవరం, పటమట, గవర్నర్‌పేట తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న నిందితులపై రౌడీషీట్లు ఓపెన్ చేసే ప్రక్రియను క్షేత్రస్థాయి ఏసీపీలు నేరుగా పర్యవేక్షించాలని కమిషనరేట్ ఆదేశా ల్లో పేర్కొన్నారు. చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పోలీసు శాఖ స్పష్టం చేసింది. మరోవైపు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తమ నాయకులపై కక్షపూరితంగానే ఈ చర్యలు తీసుకుంటున్నారని వైసీపీ ఆరోపిస్తోంది.

## బీజేపీలో కీలక మార్పులు.. ఏపీ, తెలంగాణకు కొత్త ఇన్‌చార్జిలు

**అమరావతి**




బీజేపీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక మార్పులు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలు, కో-ఇన్‌చార్జిలను నియమించింది. ఏపీ బీజేపీ ఇన్‌చార్జిగా డాక్టర్ అరవింద్ భదౌరియాను, కో-ఇన్‌చార్జిగా శ్రీమతి వనతి శ్రీనివాసన్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది. తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జిగా సునీల్ బన్సల్‌ను, కో-ఇన్‌చార్జిలుగా అభయ్ పాటిల్, శ్రీమతి రేఖా శర్మలను నియమించింది. రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత కార్యకలాపాలను సమన్వయం చేయడం.. రాష్ట్ర నాయకత్వంతో కలిసి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ఇన్‌చార్జిల ప్రధాన బాధ్యతల్లో భాగంగా ఉంటుంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో 28 జిల్లాలకు బీజేపీ జిల్లా ఇన్‌చార్జిలను నియమించడంతో పాటు.. రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో తాజా జాతీయ స్థాయి నియామకాలు వచ్చాయి.ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు బీజేపీ నాయకులకు ఇతర రాష్ట్రాల సంస్థాగత బాధ్యతలను పార్టీ అప్పగించింది. బీజేపీ ఏపీ నేత, మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందేశ్వరిని బీజేపీ ఒడిశా ఇన్‌చార్జిగా నియమించారు. తెలంగాణకు చెందిన డీకే అరుణను తమిళనాడు బీజేపీ కో-ఇన్‌చార్జిగా, డాక్టర్ కసమ్ వెంకటేశ్వర్లును కర్ణాటక బీజేపీ కో-ఇన్‌చార్జిగా నియమించారు. దీంతో తెలుగు రాష్ట్రాల నాయకులకు ఇతర రాష్ట్రాల్లో పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యతలు కూడా దక్కాయి. .

RNI NO.TGTEL/25/A5224
జోరదార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
గురువారం,
సెప్టెంబర్ 24 2026



# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లిన భారత్..




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(×జజ) విడుదల చేసిన తాజా టీ20 అంతర్జాతీయ (ు20×) టీమ్ ర్యాంకింగ్స్?లో భారత జట్టు మళ్లీ నంబర్‌-1 స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇటీవలే ఇంగ్లండ్ జట్టు శ్రీలంకపై అద్భుత విజయాలు సాధించి భారత్ నుంచి నంబర్‌-1 తాజా కిరీటాన్ని కైవసం చేసుకుంది. అయితే తాజాగా జపాన్‌తో జరిగిన చారిత్రక టీ20 మ్యాచ్‌లో భారత్ విజయం సాధించడంతో, ఐసీసీ విడుదల చేసిన తాజా పట్టికలో టీమిండియా మళ్లీ అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ప్రస్తుతం భారత్, ఇంగ్లండ్ జట్లు రెండూ కూడా సమానంగా 269 రేటింగ్ పాయింట్లను కలిగి ఉన్నాయి. అయినప్పటికీ పాయింట్ల స్వల్ప లాభంతో భారత్ నంబర్‌-1 స్థానంలో నిలిచింది.జపాన్‌లోని సానో మైదానంలో భారత్, జపాన్ జట్ల మధ్య జరిగిన తొలి చారిత్రక టీ20 మ్యాచ్ అత్యంత రసవత్తరంగా సాగింది. వర్షం కారణంగా ఐదు ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 4 వికెట్ల నష్టానికి కేవలం 32 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ పిచ్‌పై స్పిన్నర్లు బంతిని విపరీతంగా టర్న్ చేయడంతో బ్యాటింగ్ చేయడం చాలా కష్టమైంది. అయినప్పటికీ భారత బౌలర్లు చివరి ఓవర్లో అద్భుతంగా రాణించి జపాన్‌ను 30 పరుగులకే కట్టడి చేశారు. కేవలం 2 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ సాధించిన టీమిండియా, అంతర్జాతీయ ర్యాంకింగ్స్?లో తన ఆధిపత్యాన్ని మరింత బలపరుచుకుంది.తాజా ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్? పట్టికను పరిశీలిస్తే.. భారత్, ఇంగ్లండ్ జట్లు మొదటి రెండు స్థానాల్లో ఉండగా, ఆస్ట్రేలియా జట్టు 260 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇక న్యూజిలాండ్ (247 పాయింట్లు) నాల్గవ స్థానంలో, సౌతాఫ్రికా (243 పాయింట్లు) ఐదవ స్థానంలో నిలిచాయి. ఆ తర్వాత వరుసగా పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్ఘనిస్తాన్ జట్లు తర్వాతి స్థానాలను దక్కించుకున్నాయి. ఐసీసీలో మొత్తం 12 పూర్తి సభ్య దేశాలు ఉండగా, తొలిసారి అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్న జపాన్ జట్టు ప్రస్తుతం 41వ స్థానంలో ఉంది.జపాన్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం భారత జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మీడియాతో మాట్లాడుతూ పిచ్ పరిస్థితుల గురించి వివరించారు. “ఈ పిచ్‌పై బ్యాటింగ్ చేయడం నిజంగా చాలా కష్టంగా ఉంది. బంతి విపరీతంగా టర్న్ అవుతుండటంతో మా ఓపెనర్లు కూడా స్పిన్ వేగాన్ని అర్థం చేసుకోలేకపోయారు. అందుకే నేను క్రీజులో నిలదొక్కుకుని సింగిల్స్ తీయడంపై దృష్టి పెట్టాను” అని తెలిపారు. ఏదేమైనప్పటికీ కష్టమైన పరిస్థితుల్లో కూడా జట్టు విజయం సాధించడం, అదే జోరుతో ఐసీసీ ర్యాంకింగ్స్?లో మళ్లీ నంబర్‌-1 స్థానాన్ని దక్కించుకోవడం భారత క్రికెట్ అభిమానులకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది.

# బంగారం ధరల్లో ఊహించని మార్పు



బంగారం, వెండి ధరలు మళ్లీ యూటర్న్ తీసుకున్నాయి. వినియోగదారులకు ఊహించని విధంగా షాకిస్తున్నాయి. రోజురోజుకు తీపి కబురు చెబుతూ భారీగా దిగి వచ్చిన ధరలు.. ఒక్కసారిగా ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం, వెండి ధరలు ఎప్పుడు పెరుగుతాయో.. ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. నిన్న ఒక్క రోజే ధరలు భారీ స్థాయిలో పెరగడం కొనుగోలు దారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. తులంపై సుమారు 3 వేల రూపాయలకుపైగా పెరిగింది. అదే విధంగా వెండిపై స్వల్పంగా పెరిగింది. తాజాగా సెప్టెంబర్ 23వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద కొనసాగుతున్నాయి.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,510 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,560 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,670 వద్ద ట్రేడవుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,20,110 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి ధరల విషయానికొస్తే.. రూ.2.50 లక్షల వద్ద కొనసాగుతోంది. అయితే బంగారం కంటే వెండి కొంత ఊరటనిస్తోంది. ధరలలో పెద్దగా ప్రభావం చూపడం లేదు.



# జపాన్‌తో మ్యాచ్‌లో ఊహించని డ్రామా.. అంపైర్‌ను బెదిరించి గెలిచారా ?

జపాన్‌లోని సానో అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో భారత్, జపాన్ జట్ల మధ్య జరిగిన తొలి చారిత్రక టీ20 మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. వర్షం కారణంగా ఈ మ్యాచ్‌ను 5 ఓవర్లకు కుదించగా, టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్ కేవలం 32 పరుగులు మాత్రమే చేయగలిగింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన జపాన్ జట్టు అద్భుతంగా ఆడి విజయానికి అతి చేరువగా వెళ్లింది. మ్యాచ్ చివరి ఓవర్‌కు వచ్చేసరికి జపాన్ గెలుపునకు కేవలం 8 పరుగులు మాత్రమే అవసరమయ్యాయి. ఈ సమయంలో భారత బౌలర్ అక్షర్ పటేల్ అత్యంత ఒత్తిడిలో బౌలింగ్ చేయాల్సి వచ్చింది. మ్యాచ్ ఎటు తిరుగుతుందోనని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.ఆఖరి ఓవర్ వేస్తున్న స్పిన్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ తొలి రెండు బంతులకు అద్భుతంగా బౌలింగ్ చేసి కేవలం ఒక్క పరుగు మాత్రమే ఇచ్చారు. ఆ తర్వాత మూడవ బంతిని అక్షర్ లెగ్ స్టంప్ వెలుపల వేశారు. బ్యాటర్ అలెగ్జాండర్ షిరాయ్ పాట్‌మోర్ ఆ బంతిని ఎదుర్కొనే క్రమంలో స్విచ్ హిట్ ఆడేందుకు ప్రయత్నించారు. అయితే ఆ బంతిని అంపైర్ వైడ్?గా ప్రకటించారు. అక్షర్ పటేల్ వెంటనే దీనిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బ్యాటర్ షాట్ ఆడేందుకు గంటల ముందు తన స్థానాన్ని మార్చుకుని స్విచ్ హిట్ ఆడుతున్నప్పుడు, ఆ లైన్ వైడ్ ఎలా అవుతుందని బౌలర్ ప్రశ్నించారు. ఈ మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ లేకపోవడం వల్ల డీఆర్ఎస్ రివ్యూ కోరే అవకాశం కూడా టీమిండియాకు లేకుండా పోయింది.పరిస్థితి చేయిజారిపోతున్న తరుణంలో భారత జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వెంటనే రంగంలోకి దిగారు. పరిస్థితిని గ్రహించిన శ్రేయస్, నేరుగా అంపైర్ దగ్గరకు వెళ్లి రూల్స్ ఓ సారి గుర్తుచేశారు. బ్యాటర్ ఉద్దేశపూర్వకంగా స్విచ్ హిట్ ఆడుతున్నప్పుడు లెగ్ సైడ్ వెళ్ళే బంతిని వైడ్ అనకూడదని ఆయన అంపైర్‌కు స్పష్టంగా వివరించారు. కెప్టెన్ చెప్పిన లాజిక్‌ను, నిబంధనను పరిశీలించిన అంపైర్ తన తప్పును తెలుసుకుని వెంటనే వైడ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు.

## ఓటమి నుంచి టీమిండియాను కాపాడిన ఆల్ రౌండర్ అక్షర్

అంతర్జాతీయ స్థాయిలో పటిష్టంగా ఉండే టీమిండియా కేవలం 33 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించడం అందరినీ విస్మరించింది.కేవలం 33 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జపాన్ జట్టు అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత బౌలర్లకు గట్టి పోటీ ఇచ్చింది. జపాన్ బ్యాటర్లు ప్రారంభం నుంచి ఆచితూచి ఆడుతూ విజయానికి చేరువగా వచ్చారు. ఒక దశలో జపాన్ జట్టు సులభంగా నమ్మకాన్ని నిలబెడుతూ అక్షర్ పటేల్ ఆఖరి ఓవర్లో అత్యంత నిలకడగా బౌలింగ్ చేశారు. 5.1: అక్షర్ పటేల్ ఓవర్‌ను అద్భుతంగా ప్రారంభించారు. తొలి బంతిని కట్టుదిట్టంగా సంధించడంతో జపాన్ బ్యాటర్ ఒక్క పరుగు కూడా రాబట్టలేకపోయాడు. భారత్ శిబిరంలో ఉత్కంఠ మరింత పెరిగింది. 5.2: రెండో బంతికి కూడా అక్షర్ ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. బ్యాటర్ షాట్



: జపాన్‌లోని సానో అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో భారత్, జపాన్ జట్ల మధ్య జరిగిన చారిత్రక టీ20 మ్యాచ్ అత్యంత ఉత్కంఠగా జరిగింది. వర్షం కారణంగా ఈ మ్యాచ్‌ను కేవలం 5 ఓవర్లకు కుదించగా, టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు తడబడింది. ఓపెనర్ అభిషేక్ శర్మ గోల్డెన్ డక్‌గా వెనుదిరగగా, సంజు శాంసంగ్, ఇషాన్ కిషన్ తక్కువ పరుగులకే అవుటయ్యారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 16 పరుగులు చేయగా, నిర్ణీత 5 ఓవర్లలో భారత్ కేవలం 4 వికెట్లు కోల్పోయి 32 పరుగులు మాత్రమే చేయగలిగింది. గెలుస్తుందని, అంతర్జాతీయ క్రికెట్‌లో చరిత్ర సృష్టించబోతుందని అందరూ భావించారు. మ్యాచ్ చివరి ఓవర్‌కు వచ్చేసరికి జపాన్ విజయానికి కేవలం 8 పరుగులు మాత్రమే అవసరమయ్యాయి. భారత జట్టు పరువు నిలబడాలంటే ఆఖరి ఓవర్లో అద్భుతం జరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.చివరి ఓవర్.. బాల్ టు బాల్ ఉత్కంఠఇలాంటి అత్యంత క్లిష్టమైన, ఒత్తిడితో కూడిన పరిస్థితులలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బంతిని స్టార్ స్పిన్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌కు అందజేశారు. కెప్టెన్ ఆడేందుకు ప్రయత్నించినా బంతిని బౌండరీకి తరలించలేకపోయాడు. జపాన్‌పై ఒత్తిడి పెరిగింది. 5.3: అక్షర్ బంతిని కాస్త దూరంగా వేయడంతో అంపైర్ వైడ్‌గా ప్రకటించారు. దీంతో జపాన్ ఖాతాలో అదనపు పరుగు చేరింది. మ్యాచ్ మళ్లీ జపాన్ వైపు మొగ్గినట్లు కనిపించింది. 5.3: వైడ్ తర్వాత వేసిన బంతికి బ్యాటర్ పరుగులు రాబట్టేందుకు ప్రయత్నించినా అక్షర్ పటేల్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో అడ్డుకున్నారు. కీలక సమయంలో భారత్‌కు ఊరట లభించింది. 5.4: మరోసారి

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి గుడ్ న్యూస్.. ఒకేసారి అకౌంట్లోకి రూ.10 లక్షలు..




దేశంలోని ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పీఎఫ్ వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీని వల్ల కొత్తగా 51 లక్షల మంది ఉద్యోగులకు పీఎఫ్ ప్రయోజనాలు దక్కనున్నాయి. చివరిసారిగా 2014లో రూ.7500 నుంచి రూ.15 వేలకు పీఎఫ్ శాలరీ లిమిట్ పెంచారు. ఇప్పుడు 12 ఏళ్ల తర్వాత ఒకేసారి రూ.10 వేలు పెంచి రూ.25 వేలుగా నిర్ణయించారు. దీంతో రూ.25 వేల వరకు జీతం పొందేవారు తప్పనిసరిగా పీఎఫ్ పరిధిలోకి రానున్నారు. వారికి కూడా పెన్షన్, జీవిత బీమా ప్రయోజనాలు లభించనున్నాయి. అయితే పీఎఫ్ వేతన పరిమితి పెరగడం వల్ల ఉద్యోగులకు ఏయే లాభాలు ఉంటాయనే విషయాలు ఇప్పుడు చూద్దాం.బీమా సౌకర్యం రూ.10 లక్షలకు పెరుగుతుందా..?

పీఎఫ్ శాలరీ లిమిట్ రూ.25 వేలకు పెంచేందుకు బుధవారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నాయి. అయితే దీని వల్ల పెన్షన్లు, బీమా పరిమితి కూడా పెరిగే అవకాశముంది. పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి కేంద్రం పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. పదేళ్ల సర్వీస్ పూర్తి చేసినవారికి 60 ఏళ్ల తర్వాత ప్రతీ నెలా పించన్ అందుతుంది. ఈ పించన్ ఎంత అందుతుందనేది మీ శాలరీని బట్టి ఉంటుంది. శాలరీ ఎక్కువ ఉంటే పెన్షన్ సొమ్ము ఎక్కువ అందుతుంది. ఇప్పుడు శాలరీ లిమిట్‌ను పెంచడం వల్ల పెన్షన్ సొమ్ము కూడా ఆటోమేటిక్‌గా పెరగనుంది. దాదాపు 67 శాతం వరకు పెన్షన్ సొమ్ము పెరిగే అవకాశం ఉంది. ఇక పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం లైఫ్ ఇన్సూరెన్స్ ప్రయోజనం అందిస్తోంది. ప్రస్తుతం దీని పరిమితి రూ.7 లక్షలుగా ఉండగా.. ఇప్పుడు రూ.10.50 లక్షలకు పెరుగుతుందని అంచనా. ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసిన ర్వాత దీనిపై స్పష్టత రానుంది.

పెన్షన్ కూడా పెరిగే అవకాశం

ప్రస్తుతం ఉన్న రూ.15 వేల పరిమితి ఆధారంగా బీమా పరిమితిని నిర్ణయిస్తున్నారు. ఇప్పుడు రూ.25 వేలకు పెరగడం వల్ల బీమా సొమ్ము కూడా పెరుగుతుంది. ప్రస్తుత ఈపీఎఫ్ఓ నిబంధనల ప్రకారం ఉద్యోగి సర్వీసులో ఉన్నప్పుడు మరణిస్తే కనీసం రూ.2.5 లక్షలు, గరిష్టంగా రూ.7 లక్షలు కుటుంబసభ్యులకు అందుతుంది. అదే విధంగా పెన్షన్ కూడా పెరుగుతుంది. ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.వెయ్యిగా ఉండగా.. జీతంను బట్టి

# ఇది కదా కావాల్సింది.. జియో, ఎయిర్‌టెల్, వీఐ యూజర్లకు బిగ్ గుడ్ న్యూస్.. ఇక తక్కువకే..

మొబైల్ యూజర్లకు భారత టెలికాం నియంత్రణ సంస్థ ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. ఇంటర్నెట్ అవసరం లేకపోయినా డేటాతో కలిపి వచ్చే ఖరీదైన రీఛార్జ్ ప్యాకేజీలను తప్పనిసరిగా తీసుకోవాల్సిన దుస్థితికి చెక్ పెట్టేందుకు రంగంలోకి దిగింది. కేవలం వాయిస్ కాల్స్, ఎస్సెమ్మెస్ సేవలు మాత్రమే కోరుకునే వారి కోసం ప్రత్యేకమైన, చవకైన రీఛార్జ్ వోచర్లను అందుబాటులోకి తేవాలని టెలికాం ఆపరేటర్లను ఆదేశించింది. ప్రస్తుతం మొబైల్ రీఛార్జ్ చేయాలంటే డేటా, అన్‌లిమిటెడ్ కాలింగ్, ఎస్సెమ్మెస్‌లు అన్నీ కలిపి ఒకే ప్యాకేజీగా వస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు, వయోవృద్ధులు, సాధారణ ఫీచర్ ఫోన్లు వాడే వారు ఇంటర్నెట్ వాడకపోయినా భారీ మొత్తంలో డబ్బు వెచ్చించి ఫుల్ ప్యాక్ కొనుగోలు చేయాల్సి వస్తోంది. నెలవారీ రీఛార్జుల కోసం కుటుంబ బడ్జెట్ తలకిందులవుతోందని, కేవలం




మాట్లాడుకోవడానికి మాత్రమే ప్రత్యేకంగా ప్లాన్లు తీసుకురావాలనే డిమాండ్ వినియోగదారుల నుంచి చాలా కాలంగా వినిపిస్తోంది.ఈ సమస్యపై దృష్టి సారిచిన ట్రాయ్, జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ వంటి అన్ని ప్రధాన టెలికాం కంపెనీలు తమ ప్లాన్ల నిర్మాణాన్ని మార్చుకోవాలని స్పష్టం చేసింది. ఇకపై డేటాతో సంబంధం లేకుండా 30 రోజులు లేదా అంతకంటే తక్కువ వ్యాలిడిటీతో కూడిన ప్రత్యేక వాయిస్ కాలింగ్, ఎస్సెమ్మెస్ వోచర్లను కచ్చితంగా ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. దీనివల్ల వినియోగదారులపై అనవసర ఆర్థిక భారం తప్పనుంది.సులభంగా చెప్పాలంటే.. కేవలం ఫోన్ కాల్స్ మాత్రమే మాట్లాడుకునే వారిపై ఇంటర్నెట్ డేటాతో కూడిన ఖరీదైన రీఛార్జ్ ప్యాక్‌లను బలవంతంగా రుద్దకూడదన్నదే ట్రాయ్ తాజా ఆదేశాల ప్రధాన లక్ష్యం. దీని ద్వారా యూజర్లు తమ వాడకం, అవసరాలు, ఆర్థిక స్తోమతకు తగిన రీఛార్జ్ ప్లాన్‌ను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ లభిస్తుంది. అయితే ఈ కొత్త ప్లాన్ల ధరలు ఎంత ఉండనున్నాయి, టెలికాం కంపెనీలు మార్కెట్లోకి వీటిని ఎప్పటి నుంచి అమల్లోకి తెస్తాయనే పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఒకే ఒక్క హిట్



సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా నిలదొక్కుకోవడం అంత సులభమైన విషయం కాదు. వరుస అవకాశాలు అందుకోవడంతో పాటు.. వచ్చిన ప్రతి సినిమాతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలి. కొందరు హీరోయిన్లు వరుస విజయాలతో స్టార్‌డమ్ అందుకుంటే.. మరికొందరు తక్కువ సినిమాలతోనే తమకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను ఏర్పరుచుకుంటారు. అలాంటి వారిలో మలయాళ ముద్దుగుమ్మ కళ్యాణి ప్రియదర్శన్ కూడా ఒకరు.మలయాళ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన కళ్యాణి ప్రియదర్శన్.. తెలుగులోకి అడుగుపెట్టిన సమయంలోనే తన అందం, అభినయంతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా యూత్‌లో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఏర్పడింది. అయితే టాలీవుడ్‌లో ఆమె చేసిన సినిమాల సంఖ్య మాత్రం చాలా తక్కువే. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'హలో' సినిమాతో కళ్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కళ్యాణి తన నటనతో ఆకట్టుకుంది.

మలయాళ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన కళ్యాణి ప్రియదర్శన్.. తెలుగులోకి అడుగుపెట్టిన సమయంలోనే తన అందం, అభినయంతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా యూత్‌లో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఏర్పడింది. అయితే టాలీవుడ్‌లో ఆమె చేసిన సినిమాల సంఖ్య మాత్రం చాలా తక్కువే. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'హలో' సినిమాతో కళ్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కళ్యాణి తన నటనతో ఆకట్టుకుంది.సినిమా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోయినా.. హీరోయిన్‌గా కళ్యాణికి మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత మెగా హీరో సాయి ధరమ్ తేజ్ నటించిన 'చిత్రలహరి' సినిమాలో కనిపించింది. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంది. ఈ మూవీతో కళ్యాణి టాలీవుడ్‌లో మరింత గుర్తింపు తెచ్చుకుంది. చిత్రలహరి తర్వాత శర్వానంద్ హీరోగా తెరకెక్కిన 'రణరంగం' సినిమాలో కళ్యాణి నటించింది. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేకపోయింది. దీంతో తెలుగులో కళ్యాణి ప్రియదర్శన్ కెరీర్ ఆశించినంత వేగంగా ముందుకు సాగలేదు.సినిమా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోయినా.. హీరోయిన్‌గా కళ్యాణికి మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత మెగా హీరో సాయి ధరమ్ తేజ్ నటించిన 'చిత్రలహరి' సినిమాలో కనిపించింది. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంది. ఈ మూవీతో కళ్యాణి టాలీవుడ్‌లో మరింత గుర్తింపు తెచ్చుకుంది. చిత్రలహరి తర్వాత శర్వానంద్ హీరోగా తెరకెక్కిన 'రణరంగం' సినిమాలో కళ్యాణి నటించింది. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేకపోయింది. దీంతో తెలుగులో కళ్యాణి ప్రియదర్శన్ కెరీర్ ఆశించినంత వేగంగా ముందుకు సాగలేదు.మొత్తంగా టాలీవుడ్‌లో ఇప్పటివరకు ఆమె చేసిన సినిమాలు మూడే. వాటిలో 'చిత్రలహరి' మంచి విజయాన్ని అందుకోగా.. మిగిలిన చిత్రాలు ఆశించిన స్థాయిలో ఫలితాన్ని అందుకోలేకపోయాయి. సినిమాలు తక్కువగా చేసినప్పటికీ కళ్యాణి ప్రియదర్శన్‌కు తెలుగులో ప్రత్యేకమైన అభిమానులు ఉన్నారు. ఆమె అందం, సహజమైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌కు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసే ఫోటోలు తరచూ వైరల్

# ఒకే ఒక్క సినిమాతో ఆకట్టుకుంది.. కట్ చేస్తే కనిపించకుండాపోయింది



చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు. అలాగే పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా.. ఆమె ఎవరో గుర్తుపట్టారా.?ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్ మీడియాలో తన అందాలతో కుర్రకారును కవ్విస్తున్న ఆ చిన్నది ఎవరో కాదు.. తెలుగులో ఒకే ఒక్క సినిమా చేసి పాపులర్ అయ్యింది.. ఆమె పేరు సంయుక్త హెగ్డే . యంగ్ హీరో నిఖిల్ నటించిన కిరాక్ పార్టీ అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్

# అమరావతి లేదా విజయవాడ వేదికగా నంది ఫిల్మ్, నేషనల్ అవార్డులు:



తెలుగు సినీ రంగంలో ప్రత్యేక స్థానం పొందిన నంది అవార్డులను ఈ డిసెంబర్ లో ఇవ్వనున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా కళాకారులకు, సాంకేతిక నిపుణులకు పెద్దపీట వేస్తూ తెలుగు చలనచిత్ర పరిశ్రమకు సముచిత గౌరవం కల్పిస్తూ..సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం మేరకు నంది అవార్డుల వేడుకలు వైభవంగా నిర్వహిస్తామని మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మేరకు సెప్టెంబర్ లో కమిటీ ఏర్పాటు చేసి అక్టోబర్ లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని, నవంబర్ లో అవార్డులను ప్రకటించి, డిసెంబర్ లో ప్రదానం చేస్తామని స్పష్టం చేశారు.వివరాల్లోకి వెళ్తే....2025 సంవత్సరానికి అన్ని కేటగిరీల్లో నంది ఫిల్మ్, టీవీ అవార్డులను ఇవ్వాలని, దానితో పాటు 2012 నుండి 2016 వరకు ఇది వరకే ప్రకటించిన 288 ఫిల్మ్ అవార్డ్స్, 330 టీవీ అవార్డ్స్ ఇవ్వనున్నామన్నారు. అదే విధంగా 2017 నుండి 2024 వరకు సంవత్సరానికి 4 అవార్డుల చొప్పున (2 ప్రొడక్షన్, 2 స్పెషల్ జ్యూరీ) ఫిల్మ్ అండ్ టీవీ అవార్డులను ప్రదానం చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. అమరావతి లేదా విజయవాడ వేదికగా నంది ఫిల్మ్, జాతీయ చలన చిత్ర (నేషనల్ ఫిల్మ్) అవార్డులను, తిరుపతి వేదికగా నంది టీవీ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. ఈ అవార్డులన్నీ కూడా డిసెంబర్ -- 2026 లోగా ఇవ్వనున్నామన్నారు.తెర వెనుక శ్రమించిన ప్రతిభకు, తెరపై రక్తికట్టించిన నటనకు ప్రభుత్వం తరపున సత్కరించేందుకు సన్నద్ధమవుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో చలనచిత్రాలు, జాతీయ సమైక్యతపై చలన చిత్రాలు, బాలల చిత్రాలు, డాక్యుమెంటరీ చిత్రాలు, విద్యా విషయక చిత్రాలు, తెలుగు సినిమాపై రచించిన ఉత్తమ రచనలు తదితర 46 అవార్డులను నంది ఫిల్మ్ అవార్డులుగా అందించనున్నామన్నారు. నంది ఫిల్మ్ అవార్డు




# డియర్ ఆస్ట్రోనాట్' చిత్రం నుంచి డేవిడ్ థామస్‌గా గౌతమ్ వాసుదేవ్ మీనన్..

యువన్ కృష్ణ ఎంటర్టైన్మెంట్స్, మనస్విని భాగ్యరాజా సమర్పణలో కార్తీక్ భాగ్యరాజా రచన, దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'డియర్ ఆస్ట్రోనాట్'. తాజాగా ఈ మూవీ నుంచి గౌతమ్ వాసుదేవ్ మీనన్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'డియర్ ఆస్ట్రోనాట్' చిత్రంలో డేవిడ్ థామస్‌గా గౌతమ్ వాసుదేవ్ మీనన్ కనిపించబోతోన్నారు. ఈ సినిమాలో ఆయన లుక్ డిఫరెంట్‌గా ఉండబోతోందని ఈ పోస్టర్ చూస్తేనే అర్థం అవుతోంది.ఈ చిత్రంలో ఆయన పాత్ర ఎంతో ప్రత్యేకంగా ఉంటుందని, ఆయన క్యారెక్టర్ ఈ ప్రాజెక్ట్‌కు ఆసక్తికరంగాను హైలైట్ గా నిలుస్తుంది. 'డియర్ ఆస్ట్రోనాట్' అనేది అంతరిక్షంలోకి ప్రయాణించాలనే ఓ యువతి కథ. చిన్నప్పటి నుంచి అంతరిక్షంలోకి వెళ్లాలని, నక్షత్రాల మధ్య విహరించాలని కలలు కనే ఒక మహిళ కథే "డియర్ ఆస్ట్రోనాట్" చిత్రం. ఆ అసాధారణమైన కలను సాకారం చేసుకోవడానికి ఆమె సాగించే ప్రయాణాన్ని ఈ చిత్రంలో అద్భుతంగా చూపించబోతోన్నారు. ఆకాశాన్ని అందుకోవాలనే ఆమె ఆశయం వెనుక ఉన్న సవాళ్లు, పట్టుదల, ఆశ, భావోద్వేగాలను ఇందులో గొప్పగా చిత్రీకరించారు.సినిమా షూటింగ్ పూర్తి అయింది. అక్టోబర్‌లో సినిమాని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇకపై ఈ సినిమాలోని ప్రతీ పాత్రను పరిచయం చేస్తూ ఇలా 'క్యారెక్టర్ రివీల్ వీక్'ను కూడా ప్రారంభించింది. ఇందులో భాగంగా గౌతమ్ వాసుదేవ్ మీనన్‌ని డేవిడ్ థామస్‌గా పరిచయం చేశారు. ముమ్మందు 'డియర్ ఆస్ట్రోనాట్' ప్రపంచానికి సంబంధించిన మరిన్ని పాత్రలు, ఫస్ట్-లుక్ పోస్టర్లు, ఆసక్తికరమైన అప్డేట్లు రానున్నాయి.'డియర్ ఆస్ట్రోనాట్' చిత్రానికి కార్తీక్ బి కొడకండ్ల సంగీతాన్ని అందించారు. అక్టోబర్‌లో ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

# అక్క తోప్ హీరోయిన్ చెల్లి మాత్రం సినిమాలు మానేసి ఇప్పుడు ఇలా.



సినిమా ఇండస్ట్రీలో వారసత్వంగా వచ్చే అవకాశాలు కొత్తేమీ కాదు. ఇప్పటికే ఎంతోమంది స్టార్ హీరోలు, హీరోయిన్ల కుటుంబాలకు చెందిన నటీనటులు వెండితెరపై తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కొందరు వరుస విజయాలతో స్టార్‌డమ్ అందుకుంటే.. మరికొందరు కొద్దికాలానికే ఇండస్ట్రీకి దూరమయ్యారు. అలాంటి వారిలో ఒకరే నిషా అగర్వాల్. నిషా అగర్వాల్ పేరు చెప్పగానే చాలామందికి వెంటనే గుర్తొచ్చేది స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్.కాజల్‌కు చెల్లెలైన నిషా కూడా హీరోయిన్‌గా సినీ రంగంలోకి అడుగుపెట్టింది. గ్లామర్‌తో పాటు నటనతోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. తక్కువ సినిమాల్లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. నిషా అగర్వాల్ 2010లో విడుదలైన 'ఏమైంది ఈ వేళ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. వరుణ్ సందేశ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో నిషా హీరోయిన్‌గా కనిపించింది. తొలి సినిమాతోనే ఆమె నటనకు మంచి స్పందన రావడంతో పాటు, యూత్‌లోనూ గుర్తింపు సంపాదించింది.

కాజల్‌కు చెల్లెలైన నిషా కూడా హీరోయిన్‌గా సినీ రంగంలోకి అడుగుపెట్టింది. గ్లామర్‌తో పాటు నటనతోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. తక్కువ సినిమాల్లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. నిషా అగర్వాల్ 2010లో విడుదలైన 'ఏమైంది ఈ వేళ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. వరుణ్ సందేశ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో నిషా హీరోయిన్‌గా కనిపించింది. తొలి సినిమాతోనే ఆమె నటనకు మంచి స్పందన రావడంతో పాటు, యూత్‌లోనూ గుర్తింపు సంపాదించింది.ఆ తర్వాత తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో పలు సినిమాలు చేసింది. 'సోలో', 'ఇష్టం' వంటి చిత్రాలతో ఇతర భాషల ప్రేక్షకులకు కూడా పరిచయమైంది. నిషా అగర్వాల్ కెరీర్‌లో 'సుకుమారుడు', 'డీకే బోస్' తదితర సినిమాలు ఉన్నాయి. వరుసగా పెద్ద సినిమాలు చేయకపోయినా.. తన అందం, నటనతో ప్రత్యేకమైన అభిమానులను సంపాదించుకుంది. అయితే కెరీర్‌లో మరింత ముందుకు వెళ్లే సమయంలోనే ఆమె వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టింది.ఆ తర్వాత తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో పలు సినిమాలు చేసింది. 'సోలో', 'ఇష్టం' వంటి చిత్రాలతో ఇతర భాషల ప్రేక్షకులకు కూడా పరిచయమైంది. నిషా అగర్వాల్ కెరీర్‌లో 'సుకుమారుడు', 'డీకే బోస్' తదితర సినిమాలు ఉన్నాయి. వరుసగా పెద్ద సినిమాలు చేయకపోయినా.. తన అందం, నటనతో ప్రత్యేకమైన అభిమానులను సంపాదించుకుంది. అయితే కెరీర్‌లో మరింత ముందుకు వెళ్లే సమయంలోనే ఆమె వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టింది.సినిమాల్లో కొనసాగుతున్న సమయంలోనే నిషా అగర్వాల్ వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత కుటుంబ జీవితానికి ప్రాధాన్యత ఇచ్చిన ఆమె.. క్రమంగా సినిమాలకు దూరమైంది. అనంతరం తల్లిగా కొత్త బాధ్యతలు స్వీకరించడంతో నటనకు పూర్తిగా బ్రేక్

# వెంకీ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.. ఆదర్శ కుటుంబం విడుదల వాయిదా



విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్‌ల ఎంటర్‌టైనర్ మరో వారం ఆలస్యంగా ప్రేక్షకుల ముందుకు విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతోన్న భారీ వినోదాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం --ాఖ47' విడుదల తేదీ మారింది. తొలుత ప్రకటించిన తేదీ కంటే వారం ఆలస్యంగా, ఈ చిత్రాన్ని అక్టోబర్ 9, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

ప్రేక్షకులకు సంపూర్ణ వినోదానుభూతిని అందించాలనే ఉద్దేశంతో చిత్ర విడుదలను వారం రోజుల పాటు వాయిదా వేయాలని చిత్ర బృందం నిర్ణయించింది. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. మధ్యతరగతి కుటుంబ నేపథ్యంలో వెంకటేష్ పాత్రను పరిచయం చేస్తూ.. హాస్యం, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలతో టీజర్ ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.

త్రివిక్రమ్ శ్రీనివాస్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు కీలక

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224